

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్ :ఎం.మహేష్ బాబు   సంపుటి -04   సంచిక -102   పేజీలు - 12 వెల - 03/-

ఆదివారం 12/04/2026


## కడప జిల్లాలో కలకలం...

### ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పుల్లు




కడప జిల్లా ఖాజీపేటలో తనను ప్రేమించలేదన్న కక్షతో రామకీర్తన అనే విద్యార్థినిని హత్య చేసిన నిందితుడు

2

# టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు...

### రాజకీయాలు సేవ కోసమే చేయాలన్న సందేశం

- మంగళగిరిలో కార్యకర్తలతో సీఎం ముఖాముఖి
- 'క్లీన్ పాలిటిక్స్'పై కీలక దిశానిర్దేశం
- క్వాంటం టెక్నాలజీతో ఏపీ అభివృద్ధి లక్ష్యం
- విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నామన్న సీఎం
- నీటి నిర్వహణతో పంటలకు భరోసా





మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ

మిగతా 2లో

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం

: కల్వకుంట్ల కవిత



2

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల

## పదేళ్లు పూర్తి చేసుకున్న యూపీఐ..

### ప్రపంచ లావాదేవీల్లో సగం మనవే



భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఇవాళ్టితో పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్-టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది.

మిగతాది 2లో

## ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

### జేడీ వాన్స్ కు స్వాగతం పలికిన షరీఫ్



పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి స్థాపనే లక్ష్యంగా అమెరికా, ఇరాన్ మధ్య కీలక చర్చలకు అంతా సిద్ధమైంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ ఈ చర్చలకు వేదికగా నిలిచింది.

మిగతాది 2లో

## 'ఎగ్జిట్ పోల్' పై ఎన్నికల సంఘం ఆంక్షలు

ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం విధించడంతోపాటు.. తాజాగా మరికొన్ని ఆంక్షలు కూడా విధించింది.




దేశంలో జరుగుతున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఆంక్షలు విధించింది. వాస్తవానికి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో.. ఇప్పటికే ఈ నెల 9న మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. అస్సాం, కేరళం,

మిగతాది 2లో

## రేపే తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్..

### వాట్సాప్ లో రిజల్ట్స్ ఎలా పొందాలంటే..!




ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఏప్రిల్ 12న (రేపు) విడుదల చేసేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు (TGBIE) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఒక వినూత్నమైన డిజిటల్ సేవను అందుబాటులోకి తెచ్చింది. ఫలితాల విడుదల సమయంలో వెబ్‌సైట్లు మొరాయించినా లేదా ఇంటర్నెట్

మిగతాది 2లో

## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది

### : గుడివాడ అమర్నాథ్



*ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు.*

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని

మిగతాది 2లో

## డీకే అరుణ సవాల్‌ను స్వీకరించిన

### మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత పెద్ద చెరువు సుందరీకరణ పనుల చుట్టూ ముదిరిన ప్రోటోకాల్ వివాదం ఇప్పుడు రాజకీయ సవాళ్లు, ప్రతి సవాళ్లకు వేదికైంది. కేంద్రం అందిస్తున్న అమృత్ 2.0 నిధుల విషయంలో బీజేపీ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఘాటుగా స్పందించారు. మక్తల్ అభివృద్ధికి కేంద్రం వాటా ఎంత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందేమిటో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని డీకే అరుణ విసిరిన

మిగతాది 2లో

## బీజేపీ వ్యూహాలు బెంగాల్‌లో పనిచేయవు

### మమతాను 'ఐరన్ లేడీ'గా కొనియాడిన సిన్హా



- బీజేపీపై టీఎంసీ ఎంపీ ఘాటు విమర్శలు
- 'వాషింగ్ మెషీన్'లా మారిందని ఆరోపణ
- అభిషేక్ బెనర్జీ బీజేపీ కుట్రల బట్టబయలు
- "వెయ్యి కోట్ల డీల్"పై సంచలన వ్యాఖ్యలు
- బెంగాల్‌లో టీఎంసీ విజయంపై ధీమా

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ, ప్రముఖ నటుడు శత్రుఘ్న సిన్హా బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రాజకీయ వ్యూహాలు ఏమాత్రం పనిచేయవని ఆయన స్పష్టం చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను పార్టీలో చేర్చుకుని, వారికి 'క్లీన్' చిట్ ఇచ్చే 'వాషింగ్ మెషీన్'లా బీజేపీ మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం నాడు పాట్నాలో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల వైరల్ అయిన ఓ వీడియోలో వాస్తవాలు ఉన్నాయని, బీజేపీ కుట్రలను అది బట్టబయలు చేసిందని సిన్హా పేర్కొన్నారు. టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ తన చాకచక్యంతో బీజేపీ 'వెయ్యి కోట్ల డీల్' కుంభకోణాన్ని బయటపెట్టారని, దాని ప్రభావం ఇప్పుడు దేశవ్యాప్తంగా కనిపిస్తోందని అన్నారు. పెద్ద కుంభకోణాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న వారు బీజేపీలో చేరిన తర్వాత కీలక పదవులు పొందుతున్నారని, మహారాష్ట్రలో జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల విషయంలో

మిగతాది 2లో

# ‘ఎగ్జిట్ పోల్’ పై ఎన్నికల సంఘం ఆంక్షలు

పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. దీంతో అక్కడి ప్రజల తీర్పు ఎలా ఉంది? వారు




ఎలాంటి నిర్ణయం తీసుకున్నారన్నది రాజకీయంగా ఆసక్తి నెలకొన్న అంశం. దీంతో పలు మీడియా సంస్థలు సహా.. సర్వే సంస్థలు కూడా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం.. వాటిని విడుదల చేయడానికి, ప్రసారం చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. అంతే కాదు.. కనీసం వాటిలోని అంశాలను కూడా లీక్ చేయవద్దని తేల్చి చెప్పింది. వాస్తవానికి ఇలా మల్టీ స్టేట్ ఎలక్షన్స్ జరుగుతున్నప్పుడు.. ఈ నిషేధం ఎలానూ ఉంటుంది. కానీ.. తాజాగా కొన్ని విషయాలు వెలుగు చూడడంతో ఎన్నికల సంఘం రాత్రికి రాత్రి అలెర్ట్ అయింది. ఐదు రాష్ట్రాల్లోనూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సహా.. ఇతర చిన్నాచితకా పార్టీలుకూడా పోటీ చేస్తున్నాయి. ఇక, ప్రాంతీయ పార్టీలైన కొన్ని కూడా తమ సమీప రాష్ట్రాల్లో పోటీ చేస్తున్నాయి. దీంతో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు, ప్రజలు, పార్టీలు కూడా ప్రభావితం అయ్యే అవకాశం ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం విధించడంతోపాటు.. తాజాగా మరికొన్ని ఆంక్షలు కూడా విధించింది. ఇవీ ఆంక్షలు.. ం ఎట్టి పరిస్థితిలోనూ ఎగ్జిట్ పోల్స్ కు సంబంధించిన విషయాలపై లీకులు ఇవ్వరాదు. ం మీడియా సహా సర్వే సంస్థలు వ్యాసారాలు రాయడం.. ఫలితం తెలిసేలా కామెంట్లు చేయడం కుదరదు. ం సర్వే ఫలితాలను.. ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు వెల్లడించరాదు. ం ఏ సంస్థయినా.. సర్వే ఫలితాలు వెల్లడిస్తే.. వాటిని నిషేధ జాబితాలో పెడతారు. ం మీడియా సంస్థల అక్రిడేషన్‌ను రద్దు చేస్తారు.

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం

సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు...

మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ,





పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు. క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటం టెక్నాలజీతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తాం” అని వెల్లడించారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని, తమ ప్రభుత్వం ఛార్జీలను తగ్గిస్తోందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోగా, తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి తెలిపారు.

సమగ్ర నీటి నిర్వహణ ద్వారా ప్రాజెక్టులను నింపామని, మే 15 నాటికే పంటలకు నీరు అందిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి కులానికి దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు.

# ఏపీలో భగ్గుమంటున్న ఎండలు: 45 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. శనివారం కడప జిల్లాలో గరిష్టంగా 44.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ



నేపథ్యంలో, ఆదివారం కూడా పలు జిల్లాల్లో తీవ్రమైన ఎండలతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరికలు జారీ చేసింది.

శనివారం రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడప జిల్లా కొండాపురం మండలం పొట్టిపాడులో అత్యధికంగా 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 44.3 డిగ్రీలుగా రికార్డయింది. రాయలసీమ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది.

ఆదివారం పరిస్థితి మరింత తీవ్రంగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వడగాలులు వీస్తాయని, మొత్తం 93 మండలాల్లో వీటి ప్రభావం ఉంటుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది.

శుక్రవారం కూడా కాకినాడ జిల్లా కరపలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వారాంతంలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అధికారులు ముందే హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయంలో బయటకు రావొద్దని సూచించారు.

## కడప జిల్లాలో కలకలం...

# ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు



కడప జిల్లా ఖాజీపేటలో తనను ప్రేమించలేదన్న కక్షతో రామకీర్తన అనే విద్యార్థినిని హత్య చేసిన నిందితుడు వెంకటేశ్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించి, పోలీసులపైనే దాడి చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, రామకీర్తన హత్య కేసులో అరెస్టయిన వెంకటేశ్‌ను పోలీసులు మైదుకూరు నుంచి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో బాసాపురం చెక్‌పోస్ట్ సమీపంలో అతను పోలీసుల నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అడ్డుకోబోయిన పోలీసులపై ఎదురుదాడికి దిగాడు. ఈ దాడిలో ఇద్దరు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనపై కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ స్పందిస్తూ, “లొంగిపొమ్మని హెచ్చరించి, సీఐ గాల్లోకి కాల్పులు జరిపినా నిందితుడు వినలేదు. దీంతో ఆత్మరక్షణ కోసం సీఐ వంశీధర్ అతని మోకాలి కింది భాగంలో కాల్పులు జరపాల్సి వచ్చింది” అని వివరించారు. ప్రేమను నిరాకరించిందనే కోపంతోనే వెంకటేశ్, రామకీర్తన గొంతు కోసి హత్య చేశాడని ఎస్పీ తెలిపారు. ఈ హత్య ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గాయపడిన వెంకటేశ్‌కు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అమరావతి ‘ఘోస్ట్ క్యాపిటల్’గా మారే ప్రమాదం ఉంది

ఈ సందర్భంగా మలేషియాలోని ‘పుత్రజయ’ నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

ఈ చర్చల ప్రారంభం సందర్భంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, పాకిస్థాన్ ప్రధానమంత్రి ముహమ్మద్ షెహబాజ్ షరీఫ్‌తో శనివారం సమావేశమయ్యారు. ఈ భేటీలో వాన్స్‌తో పాటు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ప్రధాని షరీఫ్‌కు సహాయకులుగా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, అంతర్గత వ్యవహారాల మంత్రి మోహసిన్ రజా నఖ్వీ హాజరయ్యారు. ఇరు దేశాల ప్రతినిధులు నిర్మాణాత్మక ధోరణితో చర్చల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం పట్ల పాక్ ప్రధాని ప్రశంసించారు. ఈ చర్చలు ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికి ఒక మెట్టుగా నిలుస్తాయని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతి పునరుద్ధరణ కోసం ఇరు దేశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. అంతర్జాతీయంగా ఉత్కంఠ రేపుతున్న ఈ చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం లభిస్తుందని పలు దేశాలు ఆశిస్తున్నాయి

# పదేళ్లు పూర్తి చేసుకున్న యూపీఐ..

గణాంకాల ప్రకారం కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ. 28.33 లక్షల కోట్లు. దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో భాగమైంది. ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు దీని సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

# రేపే తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్..

ఇంటర్నెట్ నెమ్మదిగా ఉన్నా, విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ వాట్సాప్ ద్వారా నేరుగా మార్కులను తెలుసుకోవచ్చు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఐటీ శాఖ గతేడాది ప్రారంభించిన ‘మీసేవ వాట్సాప్ చాట్‌బాట్’ ఇప్పుడు ఇంటర్ ఫలితాలను కూడా అందించబోతోంది. వాట్సాప్ ద్వారా ఫలితాలు పొందే విధానం: ముందుగా మీ మొబైల్‌లో 8096 95 8096 నంబర్‌ను సేవ్ చేసుకోండి. వాట్సాప్ ఓపెన్ చేసి ఆ నంబర్‌కు ‘ఏఱ’ అని మెసేజ్ పంపండి. వచ్చే రిప్లైలో ‘మెనూ’ (వీవఅబ) పై క్లిక్ చేసి ‘BIE Exam Resultµ ఆప్షన్‌ను ఎంచుకోండి. అనంతరం »Open Serviceµ బటన్ నొక్కండి. అక్కడ మీ హాల్ టికెట్ నంబర్, సంవత్సరం (1st/2nd Year), స్ట్రీమ్ (General/Vocational) వివరాలను ఎంటర్ చేయండి. సమర్పించిన వెంటనే మీ ఫలితం మరియు మార్కుల వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి.

# డీకే అరుణ సవాల్‌ను స్వీకరించిన

సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పాలమూరు జిల్లాలో డీకే అరుణ రాజకీయ శైలి మరియు రౌడీయిజం గురించి ఎవరిని అడిగినా చెబుతారంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్న పనులకు మళ్లీ శంకుస్థాపన చేయాలని చూడటం సరికాదని, అటువంటి ప్రయత్నాలను అడ్డుకోవడంలో తప్పులేదని మంత్రి సమర్థించుకున్నారు. తాను రాజకీయాల్లో ఒకే పార్టీలో ఉంటూ ఎదిగానని, ప్రోటోకాల్ నిబంధనల గురించి తనకు పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. ఒక బీసీ బిడ్డ మంత్రి పదవిలో ఉండి అభివృద్ధి పనులు చేస్తుంటే డీకే అరుణ సహించలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. తాను మహిళలను ఎప్పుడూ గౌరవిస్తానని, డీకే అరుణను వ్యక్తిగతంగా అవమానించే ఉద్దేశం తనకు లేదని, కేవలం రాజకీయ వైఫల్యాలనే ప్రశ్నిస్తున్నానని మంత్రి క్లారిటీ ఇచ్చారు. నిధుల కేటాయింపు మరియు అభివృద్ధిపై ఏ వేదిక మీదనైనా చర్చకు రావాలని ఆయన ప్రతి సవాల్ విసిరారు.

# బీజేపీ వ్యూహాలు బెంగాల్‌లో పనిచేయవు



పరిణామాలే ఇందుకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల విషయంలో ఇదే తరహా చర్యలు తీసుకుంటారా? అని ఆయన ప్రశ్నించారు. మమతా బెనర్జీని ‘ఐరన్ లేడీ’గా అభివర్ణించిన శత్రుఘ్న సిన్హా, ఆమె నాయకత్వం ఇప్పటికే పరీక్షకు నిలిచిందని కొనియాడారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు ఆమె వెంటే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో టీఎంసీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన అనేక హామీలు నెరవేరలేదని, ఉపాధి హామీ పథకం నిధులను కూడా కేంద్రం నిలిపివేసిందని ఆయన ఆరోపించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



కర్నూలు నంది పత్రిక.... బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం మహాత్మా పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా



గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పేర్కొన్నారుఈ సంధర్భంగా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కలిసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో ఘనంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసిన నాయకులు, కార్యకర్తలు





నంది పత్రిక -ప్యాపిలియువ నాయకులు, నిరంతరం ప్రజా సేవలో తలమునకలయ్యే కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి. ప్యాపిలి పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున సమీకరించి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.?ముందుగా నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు తమ ప్రియతమ నాయకుడికి మద్దతుగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

నాయకుల ప్రశంసలు?ఈ సందర్భంగా పట్టణ మండల నాయకులు మాట్లాడుతూ.. రాఘవేంద్ర రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత అసమానమైనవని కొనియాడారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, సమస్యల పరిష్కారానికి ఆయన చూపే చొరవ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుందని తెలిపారు. కోట్ల రాఘవేంద్ర రెడ్డి నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి ,రాంమోహన్, సత్యం,రాజశేఖర్,చల్లావీరా,దీపు,దస్తగిరి,శివ,వెంకటేష్, రమేష్,ఎస్ కె వలి డిష్ శ్రీను,ప్రతాపరెడ్డి, చంద్రశేఖర్, రాజారవి, కాంతారావు, కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# డోన్‌లో వైభవంగా 'మైకేల్ స్విమ్మింగ్ పూల్ గేమింగ్ జోన్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



నంది పత్రిక -డోన్ డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైకేల్ స్విమ్మింగ్ పూల్ గేమింగ్ జోన్ ను శనివారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన ఆయన, పట్టణ ప్రజలకు, ముఖ్యంగా యువతకు



ఇటువంటి ఆధునిక క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఘనంగా రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలుస్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం అనంతరం, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను అదే ప్రాంగణంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను తెప్పించి రాఘవేంద్ర రెడ్డిచే కట్ చేయించారు. తమ అభిమాన నాయకుడు రాఘవేంద్ర రెడ్డికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాఘవేంద్ర రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజలకు సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి పార్టీల కూటమి ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మిరెడ్డి, లక్ష్మీనారాయణ, సీమ సుధాకర్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, ఆల మోహన్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 11: పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు, దాన్ని విధిగా అమలు చేసేందుకు గాను పలువురు కార్యదర్శులకు శ్రీకాళహస్తిలో నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బీకోడూరు, గాలి చెన్నయ్యపాలెం, సోమయాజుల పల్లె గ్రామపంచాయతీ కార్యదర్శులు రామ గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ శ్రీ కాంత్ లు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. పంచాయతీరాజ్ చట్టం, వాటికి సంబంధించిన సెక్షన్లు అమలు ప్రకారం పని చేయాలని శిక్షణ నిర్వాహకులు సూచించారు. గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శనివారం శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా కార్యదర్శులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

# డిజిటల్ పద్ధతిలో జనాభా గణన..

ఆత్మకూరులో ఎన్యుమరేటర్లకు ముమ్మర శిక్షణ





ఆత్మకూరు, ఏప్రిల్ 11: (నంది పత్రిక) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'జనాభా గణన 2027' ప్రక్రియ ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో వేగవంతమైంది. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ ఓబులేష్ పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు కీలకమైన క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మొదటి బ్యాచ్ కింద ఎంపిక చేసిన 43 మంది ఎన్యుమరేటర్లు, 7 మంది సూపర్వైజర్లకు సెన్సస్ యాప్ పనితీరు మరియు సమాచార సేకరణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఓబులేష్ మాట్లాడుతూ, రాబోయే జనాభా గణనను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సాధకబాధకాలను దృష్టిలో ఉంచుకుని, సెన్సస్ యాప్‌లోని ప్రతి ఫీచర్‌ను వారికి క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా యాప్‌లో పొందుపరిచిన 33 రకాల ప్రశ్నలకు సమాధానాలను సేకరించేటప్పుడు ప్రజల నుంచి సరైన సమాచారాన్ని ఎలా రాబట్టాలో ప్రాక్టికల్‌గా చూపించారు. కేవలం నివాస గృహాలకే పరిమితం కాకుండా, పట్టణ పరిధిలోని కమర్షియల్ భవనాలు, ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యాసంస్థలు, చిరు వ్యాపార దుకాణాలతో పాటు అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాల వివరాలను ఎక్కడా తప్పులు దొర్లకుండా యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణలో భాగంగా సిబ్బందిని పట్టణంలోని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లి, అక్కడ భవనాల రకాలను గుర్తించడం, యజమానుల వివరాలను సేకరించడం మరియు వాటిని ఆన్‌లైన్ డేటాబేస్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతి నిర్మాణానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారం భవిష్యత్తు ప్రణాళికలకు ఎంతో అవసరమని, ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. మాస్టర్ ట్రైనర్లు అస్లాం భాష, ఖాజా మొహిద్దీన్ గారు యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 17న బద్వేల్ ఏఐటీయూసీ ఏరియా మహాసభను జయప్రదం చేయండి

☛కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్ష మానుకోవాలి



బద్వేల్ ఏప్రిల్ 11నంది పత్రిక :ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏ ఐ టి యు సి ఏరియా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి. వి రమణ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల పెద్ద ఎత్తున వివక్ష చూపుతూ కార్మికులకు హక్కుగా ఉన్నటువంటి చట్టాలను రద్దుచేసి రాబోయేటువంటి ప్రభుత్వాలకు బానిసలుగా కార్మికులను కార్మిక కుటుంబాలను రోడ్డుకు లాగే విధంగా వ్యవహరిస్తూ ఎన్నో సంవత్సరాలుగా వారు కష్టపడి సంపాదించుకున్నటువంటి చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ సైతం గుడ్డిగా అనుసరిస్తుంది ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో దశాబ్ద కాలముగా కనీస వేతనాల సవరణ జరగలేదు,

ఎన్నికలలో కార్మికులు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అటకెక్కించారు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కేంద్రానికి గత ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు విదేశీ పర్యటనలు చేస్తూ ఎం ఓ యూ లు చేస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో ఎటువంటి అభివృద్ధి లేదు పారిశ్రామిక అభివృద్ధి మందగమనాన్ని కార్మికుల పైకి నెట్టివేస్తుంది అన్నారు పని గంటల పెంపుదలకు జీవోలను విడుదల చేసి వెట్టిచాకిరికి ప్రోత్సహిస్తుందన్నారు స్కీం కార్మికుల వేతనాలు బిల్లుల చెల్లింపు విషయాలలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల పక్షాన నిలిచి పోరాడుతుందని రాష్ట్రంలో ఐక్యకార్మికోద్యమ నిర్మాణానికి ఐక్య పోరాటానికి ముందు పీఠిన నిలిచి ఉందని ఆయన అన్నారు.ప్రజలకు దశాబ్దాలుగా ఎంతో విలువైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వ రంగానికి పెట్టుబడులు అందిస్తున్న ఇన్సూరెన్స్ రంగాన్ని నూరుశాతం ప్రైవేటీకరణ చేయాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమని బ్యాంకుల విలీనం పేరుతో ప్రభుత్వ రంగ బ్యాంకులను పరిమితం చేస్తున్నారని రక్షణ రంగాన్ని గనులను ఎయిర్ పోర్టులను ఓడరేవులను రైళ్లను విద్యుత్ సంస్థలను అంతరిక్ష పరిశోధనను ప్రైవేటుపరం చేస్తుందన్నారు దేశ విదేశాల ప్రైవేటు పెట్టుబడిదారుల కోసం మన అడుగులను భూమిని నీటిని ఆకాశాన్ని సమస్త పకృతి వనరులను కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యవహరించే తీరును ఆయన తప్పు పట్టారు.భారతదేశం అంటే అంబానీ ఆదాని అనే విధంగా ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జివిల్ నరసింహ ఈ నాగేష్ ఏఐటీయూసీ గోపవరం మండల అధ్యక్ష కార్యదర్శులు గురయ్యా ఓబులేసు లారీ యూనియన్ నాయకులు రవీంద్ర కృష్ణ రవి వెంకటేశు మల్లీ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం.

బేతంచెర్ల ఏప్రిల్ 11 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు



మహాత్మ జ్యోతిబా పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలతో మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలను అలంకరించి వారిని సన్మానించి, స్మరించుకోవడం జరిగింది. జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని గతంలో ఇదే స్కూల్లో పనిచేసి పి.జి.టి ఇంగ్లీష్ పదోన్నతి మీద బదిలీ అయిన నిరీక్షణ పాఠశాల కొరకు కూల్ అండ్ హాట్ వాటర్ ని ఇచ్చే



ఇన్సెలేటర్ ను బహుమతిగా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి. మరియా దాస్ మాట్లాడుతూ,మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే భారతదేశంలో విద్యావ్యాప్తి కొరకు ఎంతగానో కృషి చేశారని, దేశ నలుమూలల ఉన్నటువంటి, అన్ని అసమానతలను అంతం చేసి, సమానత్వాన్ని సాధించాలని భావించి, తాము నమ్ముకున్న సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం, తమ జీవితాలను త్యాగం చేశారని తెలియజేశారు. అంతేగాక అసమానతలు అనేక రూపాలలో ఉంటాయని ముఖ్యంగా కులం ,మతం, ప్రాంతం,భాష,రంగు,రూపం,స్త్రీ,పురుష, ధనిక,పేద,అంగవైకల్యం , మొదలగు అనేక అంశాలలో, వివిధ రూపాలలో ఉన్న, అసమానత్వాన్ని అంత మొందించాలని జ్యోతిబాపూలే కలలు కనే వారని, ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక్కసారి అయినా మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, భవిష్యత్తులో తమ పట్ల ఎదురయ్యేటువంటి ప్రతి వివక్షత నుంచి, తమను తాను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, డి.వెంకటలక్ష్మి,మల్లేశ్వరి,జయమ్మ,చిన్న రంగమ్మ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం.. పార్టీ బలోపేతమే మార్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

నందిపత్రిక -ప్యాపిలి రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయభేరి మోగించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామ స్థాయి నుండి పటిష్టమైన కమిటీలు?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, పార్టీ పునాదులు బలంగా ఉండాలంటే గ్రామ వార్డు స్థాయిలో కమిటీలు క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలి.నిరంతరం ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలి.

?కమిటీలు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు అంత మెరుగ్గా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

?ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

?ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు.

?"వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా, పార్టీ ప్రయోజనాలే పరమావధిగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి. ఐక్యమత్యంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయానికి బాటలు వేయాలి.

?కార్యకర్తల్లో నూతనోత్తేజం

?స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా దిశానిర్దేశం చేయడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సమావేశంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ



మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్ రెడ్డి,,సత్యం,రాజశేఖర్,చల్లావీరా,దీపు,రాము, వెంకటేష్, రమేష్,డిష్ శ్రీను, నారాయణ, కొదిరప్ప, పుల్లారెడ్డి,రవి, ప్రతాపరెడ్డి, రాజారవి, కాంతారావు, కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే కోట్ల

☛ప్యాపిలి టీడీపీ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

☛ముఖ్య అతిథిగా నివాళులర్పించిన డోన్ ఎమ్మెల్యే





నందిపత్రిక -ప్యాపిలి సమాజంలో అసమానతలను రూపుమాపి, అణగారిన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి కొనియాడారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను కూటమి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా విచ్చేసి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళు లర్పించారు.అణగారిన వర్గాల గొంతుక పూలే:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. దేశంలో విద్యా విప్లవానికి పూలే ఆద్యుడని, ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఆయన పడిన తపన అద్వితీయమని అన్నారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని పూలే ఆనాడే పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

?యువతకు స్ఫూర్తిప్రదాత

నేటి తరం యువత పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అక్షరజ్ఞానమే అసలైన ఆయుధమని నమ్మిన పూలే మార్గంలో నడిచి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమానత్వమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కూడా అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఈవేడుకల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యాలయం మొత్తం కార్యకర్తల రాకతో సందడిగా మారింది. కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,రమేష్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ప్రసాద్రెడ్డి,సత్యం,రాజశేఖర్,చల్లావీరా,దీపు, వెంకటేష్, రమేష్,డిష్ శ్రీను,ప్రతాపరెడ్డి, అలెబాద్ పరమేష్, మహేష్,రాజారవి, కాంతారావు, కృష్ణయ్య,వెంకట్ రెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా “మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే ”

☛మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా విస్తృత తనిఖీలు.

☛సరైన పత్రాలు లేని 48 వాహనాలు స్వాధీనం .

కర్నూలు నంది..... జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్యర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ ఒ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. పత్తికొండ సబ్ డివిజన్ – తుగ్గలి మండలంలోని రామళ్ళ గ్రామం, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ – కడివెళ్ళ గ్రామం , ఆదోని సబ్ డివిజన్ – ఆదోని టౌన్ లో , కర్నూలు సబ్ డివిజన్ – కర్నూలు , బి. తాండ్రపాడు గ్రామం టి వి 9 కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 240 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.





2 వేల మంది వ్యక్తులను తనిఖీలు చేశారు.

4 వందల వాహనాలను తనిఖీలు చేశారు.

సరైన పత్రాలు లేని 48 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.

గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ జూూ+జూజు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు, ఎస్సైలు , ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాటాలద్వారానే కార్మికుల హక్కుల పరిరక్షణ

☛కార్మికులకు అన్యాయం చేసే నాలుగు లేబర్ కోడ్స్ చేయాల్సిందే

☛26న తిరుపతిలో వేలాది మందితో ప్రదర్శన




కర్నూలు నంది పత్రిక ... అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను సంస్కరణల పేరుతో కేంద్ర మోడీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, పోరాటాల ద్వారా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. శనివారం నాడు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎన్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు అన్యాయం జరుగుతుందని వీటి రద్దు కోసం ఏఐటీయూసీ కార్మికులు కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. స్వాతంత్రపురమే కార్మికులకు ఉద్యోగ భద్రత ,కనీస వేతనాలు ,మౌలికమైన సదుపాయాలు , పరిశ్రమల్లో యూనియన్లు ఏర్పాటు వివిధ హక్కుల సాధించుకుందని, మోడీ ప్రభుత్వం పెట్టుబలిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం కొత్త పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో ఉన్న పరిశ్రమలు మూసివేత, కార్మికులకు ఉద్యోగం ఉపాధి దొరకక పోవడంతో దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని ప్రభుత్వ మాత్రం వికసిత భారత్ పేరుతో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలు మోసం చేస్తుందని విమర్శించారు. లాభాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రైల్వే ఆయిల్ గ్యాస్ కంపెనీలను ప్రైవేటు కన్నా చేసి ఉపాధి లేకుండా చేయడమే కుట్రలో భాగంగా అన్ని ప్రభుత్వ రంగ సమస్యలను ప్రైవేటు కన్నా చేసేందుకు కుట్ర చేస్తున్నారని దీనిపై ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని అన్నారు. తిరుపతిలో 18 వ రాష్ట్ర మహాసభలుఏఐటీయూసీ 18 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 26 నుండి 28 వరకు తిరుపతి నగరంలో నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జె లలితమ్మ తెలిపారు.26వ తేదీన వేలాది మంది కార్మికులతో తిరుపతి నగరంలో కార్మికుల భారీ ప్రదర్శన బహిరంగ సభ, 27 28 తేదీలలో 1000 మంది ప్రతినిధుల మహాసభలో కార్మిక వ్యతిరేక విధానాలపై , సమాన పనికి సమాన వేతనాలు ,ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ ,ఉద్యోగ భద్రత ,నూతన పరిశ్రమల ఏర్పాటు బిల్డింగ్ , హమాలీ,ఆటో ,మున్సిపల్ ఆశ వర్కర్ల , ప్రభుత్వ ఉద్యోగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తున కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలోఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, జిల్లా నాయకులు చిన్న రాముడు, తిమ్మ గురుడు ,హెచ్ రంగన్న, రమీజాబీ ,కాంతమ్మ, ఏ ఈశ్వర్, నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్, బి వెంకటేష్ అంగన్వాడి వర్కర్స్ చాందిని, బిల్డింగ్ వర్కర్స్ రహిమాన్, నల్లన, హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామాంజనేయులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మధు కృష్ణారెడ్డి, గణేష్, రాము.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి స్వామిని దర్శించుకున్న డోన్ ఎంఎల్ఏ కోట్ల.



బేతంచెర్ల ఏప్రిల్ 11 ( నందిపత్రిక ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మద్దులేటి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ మద్దులేటి స్వామిని శ్రీ మాహాలక్ష్మి అమ్మవార్లను డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఉపకమీషనర్ ఒ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు దేవస్థానం పురోహితులు ఎంఎల్ ఎ కోట్లకు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.శ్రీ స్వామి వారికి ఎంఎల్ఎ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయనకు ఉపకమిషనర్ ఒ



ఈఓ శ్రీ స్వామి అమ్మవార్ల చిత్ర పఠాన్ని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డికి అందజేశారు.

## ఏప్రిల్ 13వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

● అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ● అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు ● జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




కర్నూలు నంది పత్రిక...ఈ నెల 13వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

టిడిపి అధ్యకురాలు కృష్ణమ్మ వెల్లడి.





కర్నూలు నంది పత్రిక.... జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యం కర్నూల్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా పార్టీ ప్రదాన కార్యదర్శి నాగరాజు యాదవ్, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ ఎస్ సంజీవ్ కుమార్, డాక్టర్ కె ని సుబ్బారెడ్డి తో పాటు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జ్యోతిరావు పూలే వారి విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం కేకు కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన నాయకులు పూలే గురించి వారు చేసిన సేవలను గురించి వివరించడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు ఒక సంఘసంస్కర్త, విద్యావేత్త, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన బడుగుల ఆశాజ్యోతి వారు మొదటి నుంచి కూడా సమాజంలో దురలవాట్లను పారద్రోలేందుకు ఎంతో కృషి చేశారని బాల్య వివాహాలను అరికట్టడంలోనూ వితంతు వివాహాలను కోసాగించడంలో విద్య కోసం ఎంతో పాటుపడిన మహిళా విద్యావేత్తగా వారుఆ నాడు మహిళల కోసం విద్యాసంస్థను ఏర్పాటు చేశా రని తన సతీమణి అయినా సావిత్రీ బాయ్ పూలే ని మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నియమించి మహిళల విద్యకై పాటుపడ్డారు, అలాగే రాత్రి సమయంలో కూడా మహిళలకు విద్యను బోధించేలా చర్యలు తీసుకున్నవారు పులిగారు అలాగే బాలికల కోసం మొట్టమొదట 1848లో పూనాలో పాఠశాలను ఏర్పాటు చేశారని వివరించారు. ఆనాటి సమాజంలో అంటరానితనము అగ్రవర్ణాల వారి ఆధిపత్యం ఎక్కువగా ఉండేదని అలాంటి సమయంలో పూలే అగ్రకులాల వారి ఆధిపత్యాన్ని ఎదిరించి సమాజంలో మానవత్వం కోసం పాటుపడిన వ్యక్తి పూలేగారు వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కురువకార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్లు విజయ్ కుమార్ లక్ష్మీనారాయణ, ఆనందరావు, పి ఎల్ వి ప్రసాద్ రమేష్ రామాంజనేయులు ఇంకా జిల్లా పార్టీ ఉపాధ్యకులు సోమిశెట్టి శ్రీకాంత్, కార్య నిర్వహక కార్యదర్శులు ఎస్ డికియా అన్సారి, అక్షయ కుమారి, కార్యాలయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మాదాసి ఎల్లప్ప, మాజీ కార్పొరేటర్ విద్యలతారెడ్డి, బీసీ సెల్ నాయకులు సత్రం రామకృష్ణుడు జే తిరుపాల్ బాబు, నగర అధ్యక్షులు కొరకంచి రవికుమార్ టీఎన్టియుసి నాయకులు నర్సింలు, హనుమంతరావు చౌదరి, మాలతి, బి కృష్ణుడు, బాల వెంకటేశ్వర రెడ్డి

# నవ సమాజ స్థాపనకు పూలే బాటలు.. డిప్యూటీ తాసిల్దార్ ఎం నాగన్న



జూపాడుబంగ్లా: ఏప్రిల్ :11: (నంది పత్రిక ) 200 ఏళ్ల క్రితమే నవ సమాజం స్థాపనకు బాటలు వేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే200 వ జయంతి వేడుకలు తహసిల్దార్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూల మాల పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న మాట్లాడుతూ సమాజంపై చెరగని ముద్ర వేసిన ఆ మహానీయుడి పుట్టినరోజు200 ఏళ్ల తరవాత కూడా స్మరించుకోవడం పూలే గొప్పదనానికి నిదర్శనంని పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కంటే ముందే నవ సమాజ సాధనకు పూలే పునాది వేశారని అన్నారు. ఆయన ఆలోచనలు కృషి ఫలాలు నేటితరం అందుకుంటుందని చెప్పారు. మహిళా అభ్యున్నతి కోసం స్త్రి విద్యకు పాటుపడిన గొప్ప సంస్కార్త స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, ఉపాధ్యాయులుగా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. విద్యా ప్రాముఖ్యతను గురించి అట్టడుగు వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకుని, జీవితంలో మంచిగా ఎదిగి వృద్ధి చెందాలని డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయం

- విద్యతో నే సమాజ మార్పు సాధ్యం
- కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు
- సమాజ శ్రేయస్సు కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే
- అక్షరాస్యత పెంపు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి అవసరం
- జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు నంది పత్రిక....-జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం , విద్యతోనే సమాజ మార్పు సాధ్యం మని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పూలే జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు.శనివారం నగరంలోని జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా బిర్లా గేట్ సర్కిల్లో జ్యోతి రావు పూలే విగ్రహానికి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి, బి.సి, వివిధ సంఘ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించి , అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు ఫూలే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన ఫూలే గారు వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి ఫూలే గారు నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఫూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యశించాలని కోరారు . బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరుగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు.కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన ఫూలే గారు 1890 వరకు సమాజ హితానికి నిరంతరం కృషి చేస్తూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం గొప్ప పోరాటం సాగించారని తెలిపారు. మహిళలపై ఉన్న వివక్షను తొలగించడానికి, వారికి విద్యాబోధన అందించేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేసుకున్నప్పటికీ తన భార్య సావిత్రిబాయి ఫూలే కి చదువు నేర్పించి, ఆమె ద్వారా సమాజంలోని మహిళలకు విద్య అందించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అప్పటి కాలంలో బిసి మరియు నిమ్నజాతులలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేదని, ఆ పరిస్థితిని మార్చేందుకు ఫూలే గారు విశేష కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్షత వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతం మాత్రమే ఉండగా, మహిళల అక్షరాస్యత 37 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 150 సంవత్సరాల క్రితం ప్రారంభమైన విద్యా ఉద్యమం ఉన్నప్పటికీ, ఇప్పటికీ సమాజంలో పూర్తిస్థాయి మార్పు రావాల్సి ఉందని సూచించారు. ప్రత్యేకంగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇంకా బాల్య వివాహాలు, అక్షరాస్యత లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, వీటిని నిర్మూలించడానికి స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా గతంలో వితంతువులకు విద్యను అందించడం ద్వారా సమాజంలో గౌరవం కల్పించాలనే ఫూలే గారి ఆశయాన్ని నేటి తరము కొనసాగించాలని తెలిపారు. బాల్య వయస్సులో వివాహాలు చేయకుండా, పిల్లలకు మంచి విద్య అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిని ప్రసూన మాట్లాడుతూ... ఎంపీ నాగరాజు కేటాయించిన కోటి రూపాయల నిధులతో జిల్లాలోని 20 బీసీ హాస్టల్లో మరమ్మత్తులు చేయించగలిగామని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ...జిల్లాలో బీసీలకు ఉన్న సమస్యలను నాయకులందరూ కలిసి ఒక పద్ధతి ప్రకారం పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. వారికి సరియైన విద్య అందించడం , బాల్య వివాహాలను అరికట్టడం మరియు వారి అభివృద్ధికి బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు.జ్యోతిబాపూలే వేషధారుడు అరవింద్ అందరినీ ఆకర్షించాడు.బిసి పాఠశాల విద్యార్థినులు జ్యోతి బా పూలే పై ప్రదర్శించిన నృత్య రూపకం సభికుల ను ఆకర్శించింది.

ఈ సమావేశం లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్ , జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , బి సి నాయకులు నక్కమిట్టల శ్రీనివాసులు , కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మా , డైరెక్టర్ లు కురువ కార్పొరేషన్ పర్ల శ్రీను,వాల్మీకి కార్పొరేషన్ మంజునాథ్,నాయీ కార్పొరేషన్ విజయకుమార్,నాయకులు మురళి,రెడ్డి పోగు రాజకుమార్,రామకృష్ణ,

వడ్డెర సంఘం చంద్రిక, శకుంతలమ్మ , ఉల్చాల లక్ష్మీనారాయణ , ధనుంజయ ఆచార్య , బీజేపీ లక్ష్మీకాంతన్న , శాలివాహన సంఘం నాగన్న , మురళి, బాలసంజన్న, వాడాల నాగరాజు, బిసి సంఘం కన్వీనర్ నాగేష్ ,శాలివాహన మధు,మొదలగు సంఘాల నాయకులు సభను ఉద్దేశించి పూలే గురించి ప్రసంగించి పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి -- మంత్రి ఎన్ఎండీ ఫరూక్

- నంద్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు
- సామాజిక సమానత్వానికి పూలే చూపిన మార్గం స్ఫూర్తిదాయకం
- బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి
- పుస్తక పఠనం ద్వారా నాయకత్వ లక్షణాల వికాసం -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11(నంది పత్రిక):-సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే గారు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే గారు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది" అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల పోషణ కోసం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం', అవసరమైన విద్యాసామగ్రి కోసం 'విద్యార్థి మిత్ర' పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు, కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వాస్పటల్ లో 'విశ్రామ్ సదన్' నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష...



కర్నూలు నంది పత్రిక... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగుల సహాయకుల వసతి సౌకర్యార్థం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (జూ=) నిధులతో నిర్మించడానికి తలపెట్టిన 'విశ్రామ్ సదన్' ప్రాజెక్టుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పవర్ గ్రిడ్ మరియు ప్రతినిధులతో ఈరోజు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నవంబర్ 25న ప్రాథమిక చర్చలు జరిగిన నేపథ్యంలో, నేడు పనుల పురోగతి మరియు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఖ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్రామ్ సదన్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ మరియు డిజైన్లు సిద్ధమయ్యాయని, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.త్వరలో అవసరమైన గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి, శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.రూ. 14.6 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ 150 పడకల భవనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ 18 నెలల కాలపరిమితిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చీదీజజ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోగి అటెండెంట్లకు ఆసుపత్రి ప్రాంగణంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు.ఈ విశ్రామ్ సదన్‌ను కేవలం రోగుల సహాయకుల కోసం మాత్రమే కేటాయించడం జరుగుతుందని,150 పడకల సామర్థ్యంతో ఉండే ఈ భవనం రోగుల సహాయకులకు అనుకూలంగా ఉండే లాగున మరియు అత్యంత పరిశుభ్రంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.భవనం పూర్తయిన తర్వాత వసతి పొందే అటెండెంట్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేస్తామని, భద్రత మరియు పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చే పేద రోగుల సహాయకులకు ఆసుపత్రి ఆవరణలో సురక్షితమైన నీడ కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి

### పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు నంది పత్రిక... బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమాజంలో సమానత్వం కోసం మార్గం చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు కల్పిస్తూ, మహిళల సాధికారతకు పునాది వేసిన మహాత్మా జ్యోతిరావు ఫూలే సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు..అంతేకాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలు నిలబెట్టడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళ నేతలు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మొట్టమొదటి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే
- రాయలసీమ శకుంతల

కర్నూల్ ప్రతినిధి నంది పత్రికబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆర్ ఐ సి సి మెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు. శనివారం జ్యోతి రావు పూలే199 వ జయంతి వేడుకలను స్థానిక అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నిరాశ్రయుల మధ్య ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంరక్షకురాలు నిరాశ్రయులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతి రావు సేవలు చిరస్మరణీయం



## ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు నంది పత్రిక.... మహాత్మా జ్యోతిరావు సేవలు చిరస్మరణీయం, చదువుతోనే సమాజ మార్పు సాధ్యమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా నగరంలోని బిర్లా గేట్ సర్కిల్ లో ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన ఆయన, అనంతరం అక్కడే నిర్వహించిన సభలో పాల్గొన్నారు.. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన పూలే గారు వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే గారు నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు..పూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యశించాలని కోరారు . బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరుగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు.కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీనాగరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్ , జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, బి సి , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు...

# సర్పంచులకు వైయస్సార్ పార్టీ సన్మానం



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 11: బండి ఆత్మకూరు మండల సర్పంచులకు వైయస్సార్ పార్టీ శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈనెల రెండవ తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం ముగిసింది. గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో బండి ఆత్మకూరు మండలంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలను వైయస్సార్ పార్టీ కైవసం చేసుకుంది. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లకు శనివారం నంద్యాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు కూడా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాలువాతో పూల మాలలతో సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో సర్పంచులు సంపూర్ణ సహకారం అందించారని కొనియాడారు. ఈ సహకారాన్ని రాబోవు రోజుల్లో కూడా వైఎస్ఆర్ పార్టీకి అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజుల్లో భవిష్యత్తు మనదే కాబట్టి, వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. త్వరలో జరుగ బోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని, ఇందుకు తన వంతు సహకారం సంపూర్తిగా ఉంటుందని సన్మాన కర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


# సర్పంచులకు వైయస్సార్ పార్టీ సన్మానం





బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 11: బండి ఆత్మకూరు మండల సర్పంచులకు వైయస్సార్ పార్టీ శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈనెల రెండవ తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం ముగిసింది. గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో బండి ఆత్మకూరు మండలంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలను వైయస్సార్ పార్టీ కైవసం చేసుకుంది. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లకు శనివారం నంద్యాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు కూడా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాలువాతో పూల మాలలతో సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో సర్పంచులు సంపూర్ణ సహకారం అందించారని కొనియాడారు. ఈ సహకారాన్ని రాబోవు రోజుల్లో కూడా వైఎస్ఆర్ పార్టీకి అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజుల్లో భవిష్యత్తు మనదే కాబట్టి, వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. త్వరలో జరుగ బోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని, ఇందుకు తన వంతు సహకారం సంపూర్తిగా ఉంటుందని సన్మాన కర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


# ఐ ఎఫ్ టి యూ లో చేరిక

**పెనాల్టీల జీవో 21 రద్దు, సాధికారిత బోర్డు ఏర్పాటు, ఇంధన ధరలు తగ్గింపు వంటి ఎన్నికల హామీలు అమలు చేసేంత వరకు పోరాడుతాం.**

**☛ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్**




కర్నూలు నంది పత్రిక.... మోటార్ వాహనాలకు సాధికారిత బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆటో మోటార్ కార్మికులకు హామీలు అమలు చేయాలని

ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో సి క్యాంప్ సెంటర్ నందు ప్రభుత్వ డైవర్ అసోసియేషన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది.ముందుగా ఐ ఎఫ్ టి యూ కండువా కప్పి 50 మంది కార్మికులను ఆహ్వానించడం జరిగింది. ఈ సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపాల్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వి.మల్లికార్జున, నగర కార్యదర్శి వెంకటస్వామి, ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వలన 60 శాతానికి పైగా ఆదాయం కోల్పోయిన ఆటో, తుఫాన్ మోటర్ వాహనాలు వంటి డ్రైవర్లకు వాహన మిత్ర సహాయం పెంచాలనీ అన్నారు. పైగా ఐదు ప్రధాన హామీలలో ఒకదానిని ప్రకటిస్తూ మిగిలిన హామీలను




విస్మరించడం చంద్రబాబు అతి తెలివికి నిదర్శనమని అన్నారు.గత ప్రభుత్వం అమలు ఇచ్చిన నవరత్నాల పేర్లు మార్చివేసి అమలు చేస్తున్న చంద్రబాబు వాహన మిత్ర పేరును మార్చకుండా అదే పేరుతో అమలు చేయడంలోనే మతలబు ఉందని భావిస్తున్నామన్నారు.. వాహన మిత్రలో కేవలం ఓనర్ కమ్ డ్రైవర్ కు మాత్రమే పథకం అమలు జరుగుతుంది. అంతేకాకుండా కేవలం ఆటో, క్యాబ్ ఓనర్ కం డ్రైవర్లకు మాత్రమే అందుతుంది. టిడిపి, జనసేనల ఎన్నికల హామీ ప్రకారం ఓనర్ షిప్ లేకపోయినా ప్రతి డ్రైవర్ కు పథకం అందిస్తామన్నారు. అంతేకాకుండా ఆటో, తుఫాన్, క్యాబ్, లారీ వంటి అన్ని వాహనాల డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు వాహన మిత్ర పేరు మార్చకుండా పాత దాని ప్రకారం అమలు చేస్తే రాష్ట్రంలోని 15 లక్షల డ్రైవర్లలో సుమారు మూడు లక్షల మంది ఆటో, క్యాబ్ ఓనర్ కమ్ డ్రైవర్లకు మాత్రమే ఈ 15000 రూపాయలు అందిస్తున్నారని అన్నారు. 15000 రూపాయలు పెంచక పోగా డ్రైవర్ల సంఖ్యను భారీగా తగ్గించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలలో వాహన మిత్రతో పాటు ప్రధానమైన జీవో నెంబర్ 21 రద్దు, ఆటో మోటార్ కార్మికులకు సాధికారిత బోర్డు, ఇంధన ధరల తగ్గింపు వంటి హామీలు అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 21 గత ప్రభుత్వంలోనే తెచ్చినా దానిని ఈ ప్రభుత్వంలోనే భారీ పెనాల్టీలతో విచ్చల విడిగా వేలకు వేల రూపాయిలు కేసులు రాస్తున్నారని గుర్తు చేశారు. డ్రైవర్ల సంక్షేమం కోసం వాహనాల నుండి వసూలు చేస్తున్న లేబర్ సెస్సు ఉండి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం ఆ నిధులను ప్రభుత్వ ఇతర అవసరాలకు వాడుకోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఇంధన ధరలను తగ్గించడం ద్వారా రవాణా రంగ కార్మికులతో మేలు జరగడంతో పాటు ప్రజలందరికీ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని ఎన్నికల్లో చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నాం అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వర్తించకుండా ఉండే విధంగా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. =ూా అధికారులు వైట్ బోర్డు వాహనాలలు ప్యాసింజర్ని ఎక్కించుకొని ఎల్లో బోర్డు ఉన్న వాహనాలు డ్రైవర్ల కడుపు కొడుతున్నారని దానిపైన అధికారులు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ నగర అధ్యక్షులు సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి రవి, జిల్లా నాయకుడు రాజు, పీ డీ ఎస్ యూ రాష్ట్ర నాయకులు రమణ మొదలైన వారు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులు గా వంశి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షులుగా వలి, సహాయ కార్యదర్శిగా కేశవ్, కోశాధికారిగా రఘురామయ్య తోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కే జగన్నాథం

కర్నూలు ప్రతినిధి నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏ ఐ కె యస్ )90 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక సి ఆర్ భవన్ నందు




ఘనంగా నిర్వహించడం జరిగింది..

బి బి రాముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏ ఐ కె యస్ ) కల్లూరు మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాధం జండా ఆవిష్కరించారు

అనంతరం కర్నూలు నగర సిపిఐ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

మన దేశాన్ని దాదాపు 200 సంవత్సరాలు.

పాలించిన బ్రిటిష్ కాలంలో రైతులు,గ్రామీణ పేదలు తీవ్రమైన దోపిడీకి గురయ్యారు.

ఈ పరిస్థితులకు నిరసనగా 1936 ఏప్రిల్ 11 న ఉత్తరప్రదేశ్లోని లక్నోలో అఖిల భారత కిసాన్ సభ స్థాపించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు

స్వామి సహజానంద సరస్వతి తొలి అధ్యక్షుడిగా,

రైతు నాయకుడు ప్రొఫెసర్ ఎన్.జి. రంగా ప్రధాన

కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే,

రైతాంగ ఉద్యమాల పునాది అంతకుముందేఆంధ్రప్రాంతంలో పడింది.

1928 లో గుంటూరులో ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం ఏర్పడి రైతుల సమస్యలపై పోరాటాలు ప్రారంభమయ్యాయి. భూమి పన్నులు పెంపు.

జమీందారీ వ్యవస్థ, అప్పుల సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలుజరిగాయి. 1936 లో కిసాన్సభ ఏర్పాటుతో ఈ ఉద్యమాలకు మరింత

ఊపొచ్చింది. రైతు సంఘం ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి నెల్లూరు వరకుచారిత్రాత్మక పాదయాత్ర జరిగింది. దీని ప్రభావంతో ఎస్టేట్ ల్యాండ్‌యాక్ట్ కమిటీ ఏర్పడి, 1938 లో వ్యవసాయ రుణ విమోచన చట్టం.

అమల్లోకి వచ్చింది. తర్వాతి దశల్లో కూడా కిసాన్సభ దేశ వ్యాప్తంగారైతుల సమస్యలపై పోరాటాలు కొనసాగించింది. 1940 లో పలాసాలో,

1944 లో విజయవాడలో జాతీయ మహాసభలు జరిగాయి. 1948–51మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీతో పాటు రైతు సంఘాలపై

నిషేధం విధించింది. తెలంగాణ ప్రాంతంలో 1953 లో మొదటి రైతుమహాసభ జరిగింది. తెలంగాణ విముక్తి పోరాట సమయంలో పేదలకు

భూముల పంపిణీ, కౌలు రైతుల హక్కుల కోసం ఉద్యమాలు సాగాయి.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రైతు సంఘాలు విలీనం

అయ్యాయి. ఇటీవలి కాలంలో కూడా కిసాన్సభ రైతుల కోసం నిరంతరం పోరాడుతోంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి సి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న,బీసన్న, అశోక్,రామాంజనేయులు,చాంద్ భాషా, మల్లన్న రాజు,రామదాసు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆటో మోటార్ కార్మికులకు హామీలు అమలు చేయాలి

కర్నూలు బ్యూరో . ఏప్రిల్ 11 . (నంది పత్రిక ):మోటార్ వాహనాలకు సాధికారిత బోర్డు ఏర్పాటు చేయాలని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆటో




మోటార్ కార్మికులకు హామీలు అమలు చేయాలని

ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో సి క్యాంప్ సెంటర్ నందు ప్రభుత్వ డైవర్ అసోసియేషన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది. ముందుగా ఐ ఎఫ్ టి యూ కండువా కప్పి 50 మంది కార్మికులను ఆహ్వానించడం జరిగింది. ఈ సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపాల్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వి.మల్లికార్జున, నగర కార్యదర్శి వెంకటస్వామి, ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వలన 60 శాతానికి పైగా ఆదాయం కోల్పోయిన ఆటో, తుఫాన్ మోటర్ వాహనాలు వంటి డ్రైవర్లకు వాహన మిత్ర సహాయం పెంచాలనీ అన్నారు. పైగా ఐదు ప్రధాన హామీలలో ఒకదానిని ప్రకటిస్తూ మిగిలిన హామీలను విస్మరించడం చంద్రబాబు అతి తెలివికి నిదర్శనమని అన్నారు.గత ప్రభుత్వం అమలు ఇచ్చిన నవరత్నాల పేర్లు మార్చివేసి అమలు చేస్తున్న చంద్రబాబు వాహన మిత్ర పేరును మార్చకుండా అదే పేరుతో అమలు




చేయడంలోనే మతలబు ఉందని భావిస్తున్నామన్నారు.వాహన మిత్రలో కేవలం ఓనర్ కమ్ డ్రైవర్ కు మాత్రమే పథకం అమలు జరుగుతుంది. అంతేకాకుండా కేవలం ఆటో, క్యాబ్ ఓనర్ కం డ్రైవర్లకు మాత్రమే అందుతుంది. టిడిపి, జనసేనల ఎన్నికల హామీ ప్రకారం ఓనర్ షిప్ లేకపోయినా ప్రతి డ్రైవర్ కు పథకం అందిస్తామన్నారు.అంతేకాకుండా ఆటో, తుఫాన్, క్యాబ్, లారీ వంటి అన్ని వాహనాల డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు వాహన మిత్ర పేరు మార్చకుండా పాత దాని ప్రకారం అమలు చేస్తే రాష్ట్రంలోని 15 లక్షల డ్రైవర్లలో సుమారు మూడు లక్షల మంది ఆటో, క్యాబ్ ఓనర్ కమ్ డ్రైవర్లకు మాత్రమే ఈ 15000 రూపాయలు అందిస్తున్నారని అన్నారు. 15000 రూపాయలు పెంచక పోగా డ్రైవర్ల సంఖ్యను భారీగా తగ్గించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీలలో వాహన మిత్రతో పాటు ప్రధానమైన జీవో నెంబర్ 21 రద్దు, ఆటో మోటార్ కార్మికులకు సాధికారిత బోర్డు, ఇంధన ధరల తగ్గింపు వంటి హామీలు అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 21 గత ప్రభుత్వంలోనే తెచ్చినా దానిని ఈ ప్రభుత్వంలోనే భారీ పెనాల్టీలతో విచ్చల విడిగా వేలకు వేల రూపాయిలు కేసులు రాస్తున్నారని గుర్తు చేశారు. డ్రైవర్ల సంక్షేమం కోసం వాహనాల నుండి వసూలు చేస్తున్న లేబర్ సెస్సు ఉండి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం ఆ నిధులను ప్రభుత్వ ఇతర అవసరాలకు వాడుకోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. ఇంధన ధరలను తగ్గించడం ద్వారా రవాణా రంగ కార్మికులతో మేలు జరగడంతో పాటు ప్రజలందరికీ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని ఎన్నికల్లో చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నాం అన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వర్తించకుండా ఉండే విధంగా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్టిఏ అధికారులు వైట్ బోర్డు వాహనాలలు ప్యాసింజర్ని ఎక్కించుకొని ఎల్లో బోర్డు ఉన్న వాహనాలు డ్రైవర్ల కడుపు కొడుతున్నారని దానిపైన అధికారులు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ నగర అధ్యక్షులు సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి రవి,జిల్లా నాయకుడు రాజు, పీ డీ ఎస్ యూ రాష్ట్ర నాయకులు రమణ మొదలైన వారు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నిక:అధ్యక్షులు గా వంశి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షులుగా వలి, సహాయ కార్యదర్శిగా కేశవ్, కోశాధికారిగా రఘురామయ్య తోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# 111 మంది రైతులకు డీ-నోటిఫై పత్రాలు -- కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ

- దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం
- నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్ ఫలితం
- చుక్కల, 22ఏ భూముల సమస్యలకు క్లియర్ గ్రీన్ సిగ్నల్
- 'మీ భూమి -- మీ హక్కు' లక్ష్యంతో ముందుకు జిల్లా యంత్రాంగం
- ప్రతి 15 రోజులకు భూ సమస్యల పరిష్కారం - కలెక్టర్ హామీ
- పారదర్శకంగా డీ-నోటిఫికేషన్ ప్రక్రియ
- రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం - జిల్లా పరిపాలనకు ప్రజల ప్రశంసలు

నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11(నంది పత్రిక):- జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, 22ఏ-1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ-నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు



అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్‌లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.

**పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం**

జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు.పారదర్శకత -- అవినీతి నిరోధం డీ-నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

ౖతుల సంతృప్తి ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

భవిష్యత్ లక్ష్యాలు మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి -- మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ-నోటిఫై పత్రాలు అందచేశారు.

# మండలం లో కానరాని ప్లాస్టిక్ నిషేధం

- పెరుగుతున్న పాలిథిన్ కవర్ల వినియోగం
- ప్లాస్టిక్ ఉపయోగంపై నియంత్రణ కరువు
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా అమ్మకం
- ప్లాస్టిక్ భూతం విచ్ఛన్నం





నంద్యాల రూరల్, ఏప్రిల్ 11(నంది పత్రిక):- ప్లాస్టిక్ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది. 120మైక్రాన్ల కన్నా తక్కువ పరిమాణం ఉన్న పాలి థిన్ కవర్లను వినియోగిస్తే ఎన్నో అనర్ధాలు కలుగు తాయని తెలిసినా.. వినియోగదారుల్లో మార్పు రావడం లేదు. నంద్యాల మండలంలోని ప్రధాన గ్రామాలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఎక్కువగా ఉంది.

నిబంధనలకు విరుద్ధంగా

75 మైక్రాన్ల లోపు మందం గల ప్లాస్టిక్ ను వినియో గించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. 75 నుంచి 120మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ పడితే అక్కడ యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వ్యాపా రులు సైతం అటువంటి సంచుల్లో సరుకులు ఇచ్చి పంపుతున్నారు. దీనిని నియంత్రించాల్సిన అధికా రులు చోద్యం చూస్తున్నారు.

గాలిలో కలిసిన టాస్క్ ఫోర్స్

నిషేధిత ప్లాస్టిక్ క్యాన్సర్ కారణం కావడంతో ప్రభు త్వాలు ప్లాస్టిక్ ను నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని మార్గదర్శకాలు ఇచ్చింది. దీంతో గతంలో ప్లాస్టిక్ నిషేధం నిమిత్తం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు అన్నారు. ప్లాస్టిక్ను నిషేధిస్తాం, క్యారీ బ్యాగ్లు వాడితే కఠినమైన చర్యలు, నిబంధనలు పాటించని వారిపై



జరిమాన్లు విధిస్తాం అంటూ వ్యాపార సం స్థలు వద్ద నుంచి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బండిల్స్, క్యారీ బ్యాగ్లు, ప్లాస్టిక్ గ్లాసులు, పాలిథిన్ సం చులు, టీ గ్లాసులను షాపులు వద్ద నుంచి బలవంతంగా తీసుకువచ్చి నంద్యాల పురపాలక సంఘానికి అప్పజె ప్పారు. టీ, కాఫీలు ఇచ్చే స్టాల్స్ గాజు గ్లాసులు వాడేలా చర్యలు మండలంలోని షాపులు వద్ద ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు కేసులు నమోదు, జరిమానులు వసూలు. ఇక అనుమతి లేని ప్లాస్టిక్ మండలంలో కానరాదు అంటూ హడావిడి చేసిన గ్రామ పంచాయతీ అధికారులు అనంతరం కాలంలో ఫుల్ స్టాప్ పెట్టారు. దీంతో ప్లాస్టిక్ నిషేధం అటకెక్కింది.

బయో డిగ్రేడ్బుల్ ఖర్చుతో కూడుకున్నది

క్యారీ బ్యాగ్లు స్థానంలో చేతి సంచులు, లేని పక్షం లో ప్రజలకు హాని చేయని బయోడిగ్రేడబుల్ (ప్రత్యామ్నాయ) క్యారీ బ్యాగ్లు వాడే విధంగా చూడాలి. కొన్ని స్వచ్ఛంధ సేవా సంస్థలు అప్పుడు అప్పుడు ప్లాస్టిక్ సంచులు స్థానంలో ప్రత్యామ్నాయ బయోడిగ్రేడబుల్. చేతి సంచులు అందించారు. మరికొన్ని పద్ధతులు కూడా వస్తున్నాయి. మట్టిలో త్వరితగతిన కలిసే సంచులు తీసుకురావాల్సి ఉంటుందని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. బయోడిగ్రేడుల్ ఖర్చుతో కూడుకున్నది కావడంతో అన్ని షాపులు వద్ద తిరిగి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఇచ్చేస్తున్నారు. నేడు అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం జరుగు తున్న నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లును రేట్లు పెంచి అమ్ముతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు శూన్యం

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ను నిషేధించి.. దీని స్థానం లో జూట్, క్లాత్ బ్యాగులు, కాగితం కవర్లను అందుబాటులో ఉంచాలి. ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఎవరూ చూపటం లేదు. సేంద్రియ పత్తి, వెదురు, చెక్క, మట్టి, పింగాణి, ప్రకృతిలో త్వరగా కలిసిపోయే ప్లాస్టిక్ తో చేసిన వస్తువులను వాడాలి. మట్టి, పింగాణి పాత్రలను ఆహారం నిల్వ చేయడానికి వినియోగించుకోవాలి. ప్రజలు వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేయడం తో వీటిని తిన్న మూగజీవులు సైతం మృ త్యువాత పడుతున్నాయి.

ప్లాస్టిక్ నిషేధాన్ని తుంగలోకి తొక్కారు

ప్రారంభంలో దాడులు నిర్వహించినప్పుడు ప్రతాపం చూపిన అధికారులు అనంతరం హోల్ సేల్ వ్యాపారులపైన, చిరువ్యాపారులు వద్ద నుంచి దాడులు అంతంత మాత్రంగానే నిర్వహించడంతో ప్లాస్టిక్ నిషేధాన్ని తుంగలోకి తొక్కారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, అధికా రులు స్పష్టమైన నిర్ణయం తీసుకుని ప్లాస్టిక్ సం పూర్ణ నిషేధాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిషే ధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లు, ఇతర ప్లాస్టిక్ సం చులు, టీ గ్లాసులు ప్రజలకు ఇవ్వరాదు. టాస్క్ ఫోర్సు బృందం తనిఖీలు చేయాలి.

ప్లాస్టిక్ కవర్లు వినియోగం తగ్గించాలి -శివ కుమార్

మానవ జీవన శైలికి హాని చేస్తున్న నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగం పట్టణంలో తగ్గించే విధంగా అధికారులు కృషి చేయాలి. ప్రభుత్వ ఆదే శాలను అమలు చేయాలి. వ్యాపారస్తులు అందరూ- ప్రజలందరికి డిగ్రేడ?్నల్ కవర్లు మాత్రమే అందిం చే విధంగా చూడాలి. టాస్ఫోర్స్ బృందాలు తనిఖీలు చేయాలి. హానికరమైన ప్లాస్టిక్ ను నిషేధించాలి.

# ఇంటర్ డిస్టిక్ హాకి అండర్ 21 జూనియర్స్ బాలికల జట్టు ఎంపిక



నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 11 ( నంది పత్రిక ) హాకీ నంద్యాల డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్టిక్ హాకీ అండర్ 21 జూనియర్స్ బాలికల జట్టు ఎంపిక శనివారం హాకీ నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఎంపిక కాబడిన జట్టు ఈనెల 16వ తేదీ నుండి 18 వ తేదీ వరకు చిత్తూరులో రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి దివాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నంద్యాల ఎస్పీజీ క్రీడా మైదానంలో హాకీ జట్టు ఎంపిక కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రతినిధులతో రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్యరాజు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు వెటర్న్ హాకీ క్రీడాకారుడు సిరివెళ్ల విల్సన్ జెర్సీలను స్పాన్సర్ చేశారు. నంద్యాల జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్యరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి దివాకర్, కోచ్ శ్రావణ్ జెర్సీలను క్రీడాకారులకు బహుకరించారు. హాకీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, జిల్లా కార్యదర్శి దివాకర్, వెటరన్ క్రీడాకారుడు విల్సన్ మాట్లాడుతూ..నంద్యాల జిల్లాలకు హాకీలో మంచి గుర్తింపు తీసుకురావాలని, రాష్ట్ర , జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని తెలిపారు. అలాగే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉందని ఉద్యోగాలలో వారికి అవకాశాలు ఎంతో మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ హాకీ జట్టులో పాల్గొంటున్న నంద్యాల జిల్లా క్రీడాకారులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీలలో పాల్గొని నంద్యాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెటర్న్ హాకీ క్రీడాకారులు కారు రవికుమార్, మిద్దె చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- ఇంటింటి చెత్త సేకరణకు 20 వాహనాల ప్రారంభం





కర్నూలు నంది పత్రిక..... స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత ఇస్తూ నగరంలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఎన్ఆర్ పేటలోని నగరపాలక కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలి విడతలో 20 వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి శానిటేషన్ మైక్రో పాకెట్ పరిధిలో సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. రహదారులు, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత జాబితాలో నమోదైన భూముల సమస్యలను పరిష్కరించే దిశ.

**--బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగ మణి.**




బేతంచెర్ల ఏప్రిల్ 11 ( నంది పత్రిక ). బేతంచెర్ల మండలం పరిధిలోని రైతులకు సంబంధించిన 22(ఎ) నిషేధిత జాబితాలో నమోదైన భూముల సమస్యలను పరిష్కరించే దిశగా, వారి పేర్లను తొలగించి భూముల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకుంటూ, శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో అధికారిక ప్రొసీడింగ్స్ జారీ చేశారు.ఈ సందర్భంగా క్రింది రైతుల వివరాలు పరిశీలించి, వారి భూములను 22 (ఎ) జాబితా నుండి తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరిగింది: దుడుకూరి రంగయ్య -- కొలుములపల్లె గ్రామం వెంకట రామయ్య బెల్లారి -- కొలుములపల్లె గ్రామం కురువ వెంకటేష్ -- బేతంచెర్ల గ్రామంబెల్లం పార్వతమ్మ -- బేతంచెర్ల గ్రామంబెల్లం తిప్పలమ్మ -- బేతంచెర్ల గ్రామందండు పెద హుసేన్ సాహెబ్ -- రంగాపురం గ్రామం

ఎస్. లక్ష్మి నారాయణ శెట్టి -- బుగ్గాని పల్లె గ్రామం మరియు ఇతర అర్హులైన రైతుల వివరాలు కూడా పరిశీలనలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల తహసీల్దార్ నాగమణి డిప్యూటీ తహసీల్దార్ మారుతి సంబంధిత విఆర్ఓలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# బడుగుల ఆశాజ్యోతి పూలే

☛ నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు నంది పత్రిక.... బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపి వారి అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ తనిఖీ...





కర్నూలు నంది పత్రిక.... కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఖ. వెంకటేశ్వర్లు శనివారం ఆసుపత్రిలోని ఏఎంసీ వార్డును సందర్శించారు. వార్డులో ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులను అలాగే నూతన ఆక్సిజన్ ప్యానెల్ బోర్డ్స్ ను అమర్చడం వంటి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల నాణ్యతను తనిఖీ చేసి, విద్యుత్ మరియు ఆక్సిజన్ సౌకర్యాల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.?అనంతరం, వార్డులో రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్న సూపరింటెండెంట్ గారు రోగులకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని, రోగుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

--రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి



నంద్యాల రూరల్, ఏప్రిల్ 11(నంది పత్రిక):- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని పద్మావతి నగర్ సమీపంలో ఉన్న వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గం బానిసత్వ శృంకులాలను తెంచి నిర్మూలించిన మహోన్నతుడని, భారతీయతలో వెలసిన కులరక్కసిని అత:పాతాళానికి అనవద్రొక్కిన మహోన్నత మూర్తి, కుల వ్యవస్థ లేని నవ సమాజ నిర్మాణానికి కంకణం కట్టుకున్న నిబంధికుడు, సామాజిక సమానత్వము సమసమాజ న్యాయానికి వన్నె తెచ్చిన ఏరోచిత సామాజిక విప్లవ యోధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల శ్రీరాములు (తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఏ .సీ. వెంకటసుబ్బయ్య (ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు), నులకంచందనం లక్ష్మన్న (ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలు.



బేతంచెర్ల ఏప్రిల్ 11 ( నందిపత్రిక) మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బేతంచెర్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల ఓ.బి.సి మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, టౌన్ అధ్యక్షులు లెక్చరర్ రవికుమార్, కార్యదర్శి మధు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా కార్యదర్శి వసంత్ కుమార్, బేతంచర్ల టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ముత్యాల ఎల్లయ్య రాజు జ్యోతిరావు పూలే వారి ఆశయాలను భారతీయ జనతా పార్టీ ముందుకు తీసుకుని వెళుతూ బడుగు, బలహీన వర్గాల వారిని దేశ నాయకులుగా, రాష్ట్ర నాయకులుగా తీసుకొని పోయి వారి అభ్యున్నతకు పాటుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, బేతంచెర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి రవి శంకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కోట్ల హరికృష్ణ, కార్యదర్శి రాముడు, బేతంచెర్ల మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉన్నం మనోహర్ చౌదరి, పాలం మద్దిలేటి రెడ్డి, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుష్పాంజలి ఘటించి, వారి ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడమే మనము వారికి అందించే నివాళి అని తెలియజేశారు .

# ఆల్ ఇండియా కిసాన్ సభ 90 వ ఆవిర్భావ దినోత్సవం.





బేతంచెర్ల ఏప్రిల్ 11 ( నంది పత్రిక ). ఆల్ ఇండియా కిసాన్ సభ ( ఎఐకెఎస్) 90వ సంవత్సర ఆవిర్భావ దినంను దేశవ్యాప్తంగా 434 జిల్లాల్లో విస్తరించిన ఎఐకెఎస్ 75 వేలకు పైగా గ్రామ యూనిట్లలో ఏప్రిల్ 11శనివారం ఎర్రజెండా ఎగురవేయబడింది. అందులో భాగంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల సెంటర్ నందు, సీఐటీయు కార్యాలయం దగ్గర రైతు సంఘం జిల్లా ఉపాధక్షులు వి. సుబ్బరాయుడు ఎ ఐ కె ఎస్ జెండాను ఎగుర వేశారు. మండల అధ్యక్షులు సిహెచ్. మద్ధిలేటీ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం, సామంతవాదం, క్యాపిటలిజం, నూతన వలసవాదం మరియు అన్ని రకాల ఆర్థిక దోపిడీ, సామాజిక అణచి వేతలపై పోరాడుతున్న భారతదేశంలోని అతిపెద్ద మరియు శక్తివంతమైన రైతు సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని స్మరించుకున్నారు. ఎఐకెఎస్ యొక్క ప్రయాణం స్వతంత్ర భారతదేశం పుట్టుకకు ముందే ప్రారంభమైంది. దేశ స్వాతంత్ర్య పోరాటంలో తన విశిష్ట పాత్రతో మొదలైన ఈ సంస్థ, 1936 ఏప్రిల్ 11న లక్నోలో జరిగిన తన మొదటి జాతీయ సదస్సులో జమీందారీ వ్యవస్థ నిర్మూలన మరియు “దున్నేవారికే భూమి” అనే డిమాండ్‌ను ముందుకు తెచ్చిన తొలి ఆల్ ఇండియా సంస్థగా నిలిచింది. వివిధ ప్రావిన్షియల్ కిసాన్ సభలు చేపట్టిన నిరంతర పోరాటాల వల్లే జాతీయ ఉద్యమానికి జీవం లభించింది. బ్రిటిష్ పాలకులు మరియు జమీందారుల తీవ్ర అణచివేతల కారణంగా, వేలాది మంది రైతులు ఈ పోరాటాల్లో ప్రాణత్యాగం చేశారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో నిజాం వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం, బెంగాల్‌లో టేభాగా ఉద్యమం,కేరళలో పున్నప్రా-వయలార్ మరియు ఉత్తర మలబార్ పోరాటాలు, త్రిపురలో గణముక్తి పరిషత్ పోరాటం, పంజాబ్‌లో ముజారా కౌలు రైతుల పోరాటం, అస్సాంలో సుర్మా లోయ ఉద్యమం, బీహార్‌లో బకాశ్త్ భూమి పోరాటం, కాశ్మీర్‌లో రైతుల పోరాటాలు, రాజస్థాన్‌లో శేఖావాటి రైతు ఉద్యమం, మహారాష్ట్రలో వార్లీ ఆదివాసీ తిరుగుబాటు మరియు సతారా సమాంతర ప్రభుత్వం వంటి అనేక తీవ్రమైన పోరాటాలను కిసాన్ ఉద్యమం మరియుఎఐ కెఎస్ స్వాతంత్ర్యానికి ముందు కాలంలో నిర్వహించాయి. ఈ పోరాటాల విజయాల వల్ల, శతాబ్దాలుగా నిర్లక్ష్యం మరియు దోపిడీకి గురైన, భారత రైతులు శక్తివంతమైన రాజకీయ శక్తిగా ఎదిగారు. మరియు వారి ప్రయోజనాలను స్వతంత్ర భారత దేశంలోని ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇటీవలి కాలంలో, 2020-21లో ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన ఒక సంవత్సర కాలం పాటు సాగిన చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ఎఐకెఎస్ కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యమం చివరకు మూడు నల్ల రైతు చట్టాల రద్దుకు దారితీసింది. ఈ ఉద్యమం ద్వారా సమ్యుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఏర్పాటు ద్వారా, అనేక రైతు సంఘాల మధ్య శక్తివంతమైన ఐక్యత ఏర్పడింది.

ఇటీవలి సంవత్సరాల్లో, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, బీహార్ మరియు కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ఎఐకెఎస్ భారీ మరియు విజయవంతమైన రాష్ట్ర స్థాయి పోరాటాలకు నాయకత్వం వహించింది.

కార్మిక-రైతు ఐక్యతను బలోపేతం చేయడానికి ఎ ఐ కె ఎస్, సీఐటీయూ మరియుఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం కలిసి సంయుక్త చర్యలు చేపట్టింది. ఎస్ కెఎం మరియు కేంద్ర కార్మిక సంఘాలు కూడా అనేక కీలక సమస్యలపై, భారీ సంయుక్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. భవిష్యత్ లో రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాలు కలిసి హక్కుల కోసం మరియు భూమి ఆక్రమణలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు నాయకులు బాల శేఖర్, బాలాజీ, వెంకటేశ్వర్లు, ఖాజాభాస, రామాంజనేయులు, రాజు, రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా లోని అంగన్వాడీ పోస్టుల భర్తీ కీ దరఖాస్తుల ఆహ్వానం..

నంద్యాల బ్యూరో, ఏప్రిల్11(నంది పత్రిక):-నంద్యాల జిల్లా పరిధిలో 6 ఐసిడియస్ ప్రాజెక్ట్ లలోని మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు, మిని అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ ఆయాలు నియమకమున కై అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు 7 పోస్టులు అంగన్వాడీ ఆయాలు 101పోస్టులు ఖాళీలున్నాయన్నారు. అంగన్వాడీ కార్యకర్త పోస్ట్ కు కావాల్సిన అర్హతలు:- అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు అభ్యర్థి తప్పని సరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలనని

అభ్యర్థినులు 1.07.2025 నాటికి 21 వ సం. ల వయస్సు నిండి 35సం. ల వయస్సు లోపు వారై ఉండవలెనన్నారు.

అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితురాలై ఉండవలెనని స్థానిక నివాసితురాలై ఉండాలని,

యస్. సి. యస్ టి జనవాస ప్రాంతాలలో అభ్యర్థినిల లో 21 సం. వయసు నిండిన వారు లేనిచో దిగువ వయస్సు 18 సం. నిండిన వారిని పరిగణలోనికి తీసుకొనబడునన్నారు. అంగన్వాడీ ఆయా పోస్టునకు కావాల్సిన అర్హతలు :-

అభ్యర్థి తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను. ఒక వేళ 10 వ తరగతి వాళ్ళు ఎవరూ లేనిచో ఎక్కువ చదువు చదివి ఉత్తీర్ణులై ఉండవలయునన్నారు.అభ్యర్థినులు 01.07.2025 నాటికి 21 వ సం.ల వయస్సు నిండి 35సం. ల వయస్సు లోపు వారై ఉండవలెనని,అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితురాలై ఉండవలెను మరియు స్థానిక నివాసితురాలై ఉండవలెనని ఆమె పేర్కొన్నారు.

యస్. సి. యస్ టి జనావాస ప్రాంతాలలో అభ్యర్థినిల లో 21 సం. వయసు నిండిన వారు లేనిచో దిగువ వయస్సు 18 సం. నిండిన వారిని పరిగణలోనికి తీసుకొనబడనని పీడీ తెలిపారు. జతపరచవలసిన ధృవ పత్రములు :-

పుట్టిన తేదీ/ వయస్సు ధృవీకరణ పత్రము

కుల ధృవీకరణ పత్రము (యస్సీ అభ్యర్థినులు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య: 7, తేది:18.4.25 ప్రకారం వారి యొక్క కులం ఏ గ్రూప్ నకు వర్తిస్తుందో తెలియజేస్తున్న ధృవీకరణ పత్రం (లేటెస్ట్) ది జతపరచవలయును.

విద్యార్హత ధృవీకరణ పత్రము - యస్.యస్.సి మార్క్ లిస్ట్, టి.సి, మరియు యస్. యస్. సి లోపు ఎక్కువ తరగతి చదివిన మార్క్ లిస్ట్ మరియు టి.సి. జతపరచవలయును.నివాస స్థల ధృవీకరణ పత్రము వితంతువు అయినచో నచో భర్త మరణ ధృవీకరణ పత్రము మరియు 18 సం. ల పిల్లలు ఉన్నచో, వారి యొక్క వయసు ధృవీకరణ పత్రము. 6. వికలాంగులు అయినచో సదరన్ వారు జారీ చేసిన సర్టిఫికేట్.

ఆధారు కార్డ్,రేషన్ కార్డు

దరఖాస్తు వెంట అవసరమగు ధృవ పత్రములు జిరాక్స్ కాపీలను (సెల్ఫ్ అటెస్టేషన్ చేయవలెను) జత పరచి సంబంధిత సి. డి. పి. ఒ కార్యాలయమునకు 14.04.2026 తేదీ నుండి 23.04.2026 వ తేదీ సాయంత్రము 5.00 గంటల లోపల కార్యాలయముల పని దినములలో సమర్పించవలేనని పీడీ లీలావతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన - కలెక్టర్ రాజకుమారి పిలుపు

☛పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు కీలకం - కలెక్టర్

☛స్కీన్ టైమ్ తగ్గించి ఆటలు, పుస్తక పఠనం పెంచాలి

☛మహిళా, శిశు అభివృద్ధి అధికారులకు ఓరియంటేషన్ ట్రైనింగ్



నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11(నంది పత్రిక):- జిల్లాలో ఈ నెల 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా మరియు శిశు అభివృద్ధి, సాధికారత శాఖలో పనిచేస్తున్న అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “పోషణ్ పక్వాడా” 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని ఆమె హెచ్చరించారు.

అధిక ఉప్పు, సోడియం కలిగిన ఆహారం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే జంక్ ఫుడ్ వల్ల ఖాళీ కేలరీలు అధికంగా శరీరంలో చేరి ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పీచు పదార్థాల లోపం కారణంగా జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకం వంటి ఇబ్బందులు వస్తాయని, సహజమైన పండ్లు, కూరగాయలు, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అదనపు చక్కెరలు, ప్రిజర్వేటివ్స్ ఉన్న ఆహారం పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు, ఏకాగ్రత లోపం, అతి చురుకుదనం వంటి సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. మన సంప్రదాయ ఆహారం ఆరోగ్యానికి బలమని, స్థానిక ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని ఆమె వివరించారు. చిన్నారులకు చక్కెర వినియోగాన్ని తగ్గించడం, మొబైల్ ఫోన్లు, టీవీ స్క్రీన్‌లను దూరంగా ఉంచడం అత్యంత అవసరమని చెప్పారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల నిద్రలేమి, కంటి సమస్యలు, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం, క్రమబద్ధమైన ఆటలు, కుటుంబంతో గడిపే సమయం కీలకమని పేర్కొన్నారు. ఇంటి లోపల, బయట ఆటలు ఆడేలా ప్రోత్సహించడం ద్వారా శారీరక, సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే పుస్తక పఠనం, కథలు చెప్పడం వంటి అలవాట్లు పిల్లల్లో ఊహాశక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, భాషా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ బంధాలు బలపడటమే కాకుండా సంప్రదాయాలు తదుపరి తరాలకు చేరుతాయని పేర్కొన్నారు. పిల్లల శ్రేయస్సు కోసం ఇప్పటి నుంచే సరైన నిర్ణయాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారి లీలావతి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి: డీఎస్పీ రామాంజి నాయక్.



వెలుగోడు, ఏప్రిల్ 11 (నంది పత్రిక): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సూచించారు. వెలుగోడు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం సాయంత్రం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీ జీవితమే కాకుండా మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తు కూడా మీపై ఆధారపడి ఉంటుందని, అందుకే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు మహిళలపై నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల పట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదని, మొబైల్ ఫోన్లలో వచ్చే అనుమానాస్పద సందేశాలు, తెలియని కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నచిన్న విషయాలపై ఘర్షణలకు దిగకుండా నాణ్యమైన మార్గాలను అనుసరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి
- కిసాన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు సన్మానం
- డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ



కర్నూలు ప్రతినిధి నంది పత్రిక రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించిన అనంతరం, కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి నాయుడు మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. మన పార్టీలో ఫ్రంటల్ ఆర్గనైజేషన్ లో కిసాన్ కాంగ్రెస్ ఎంతో కీలకంగా పని చేస్తావుంది. ఆ రోజు మన దేశంలో కరువు కాటకాలతో ఉన్న సమయంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుక వచ్చింది కాంగ్రెస్ పార్టీ. కిలో రూపాయి బియ్యం కానీ ఎన్నో పథకాలతో పేదవారిని ఆదుకుంటుంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే ప్రస్తుత కాలంలోనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిట్టుబాటు ధరలు లేక రైతుల సంక్షేమ పథకాలు తీసుకొచ్చేది కేవలం కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూస్తున రైతులకు కనీసం గిట్టుబాట్టు ధర అందకపోవడం రైతులు నష్టపోయిన పంటకు కనీసం గిట్టుబాటు ధర రాకపోవడం ఇలాంటివి కిసాన్ కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలు అద్భుతమైనవి. రైతు చట్టాన్ని తీసుకొచ్చినపుడు వాటిని మళ్ళీ వెనక్కు నెట్టెంతవరకు వరకు కిసాన్ కాంగ్రెస్ ను అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఇక్కడ కర్నూలు జిల్లాలో రైతులు ఎదురుకుంటున్న సమస్యలు కీలకంగా కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గారు వచ్చిన వెంటనే రైతుల సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడా కిసాన్ కాంగ్రెస్ విభాగం యాక్టీవ్ గా నియోజకవర్గాలలో రైతు సమస్యల పైన పోరాడాలని ఈ రోజు ఆదర్శ రైతులకు సన్మాన కార్యక్రమం చేసుకుంటున్నాము. ఇది మంచి పరిణామం అని క్రాంతి నాయుడు తెలియజేశారు. ముందుగా ఆదర్శ రైతులైన ఏ రామకృష్ణారెడ్డి, ఉప్పల భాస్కర్ రెడ్డి, ఈ భరత్ మొదలగు రైతులకు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మల్లికార్జున యాదవ్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి వశీ భాష, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు కల్లూరు ప్రభాకర్, కేశవరెడ్డి ఆసిఫ్ అలీ ఖాన్ మొదలగువారు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే

- పూలే 200వ జయంతి ఉత్సవ వేడుకలో జేసీ డా. నిధి మీనా



కడపబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 11:నంది పత్రిక మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శ ప్రాయుడు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జేసీ డా. నిధి మీనా పిలుపునిచ్చారు.

శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు మహాత్మ జ్యోతిబా పూలే 200 వ జయంతి ఉత్సవాలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ డా. నిధి మీనా హాజరవ్వగా అతిథులుగా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అభివృద్ధి డైరెక్టర్ వడ్ల శ్రీనివాసచారి, రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం. శ్రీధర్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, రాష్ట్ర నూరు భాష అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ నగూర్ వీరభద్రుడు, రాష్ట్ర దాసరి అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ గోవింద్ సుబ్బయ్య, రాష్ట్ర యాదవ్ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్ తడిత ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ.. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. "సత్య శోధక సమాజం" అనే సంస్థను నెలకొల్పిన ఆయన అన్ని వర్గాల వారి మధ్య అసమానతలు తొలగించేందుకు కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలను.. దోపిడీ వ్యవస్థ, అంటరాని తనం నుండి విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే గిట్టని జ్యోతి రావు పూలే అందరి ఆనందాన్ని కోరే ఆశావాది, ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, కులవ్యవస్థ నిర్మూలనకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం.. సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొనివచ్చారన్నారు. సామాజిక పరిణామాలకు, సంఘ సంస్కరణలకు.. తండ్రి లాంటి వారు పూలే అని పేర్కొన్నారు.డిఆర్వో మల్లికార్జున మాట్లాడుతూ... కుల వ్యవస్థను రూపుమాపాలంటే.. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతంగా అభివృద్ధి చెందినపుడే సాధ్యమవుతుందన్నారు. వీటన్నింటినీ అధిగమించాలంటే.. ఒక్క విద్య వల్లనే సాధ్యం అవుతుందని అనుభవ పూర్వకంగా గ్రహించిన అధ్యయనకర్త జ్యోతిరావు పూలే అన్నారు. కుల, మత, వర్గ, వర్ణంతో సంబంధం లేకుండా మనవులందరూ దేవుని బిడ్డలే... దేవుని దృష్టిలో అందరూ సమానమే అన్న సిద్ధాంతాన్ని నమ్మిన ఆయన.. మనకు మానవ హక్కులు ఎంతో అవసరం అని భావించారన్నారు. అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని అణచివేయడానికి.. ఆయనకు ఎదురైన ఎన్నో అనుభవాలు.. అట్టడుగు వర్ణాల ప్రజల అభ్యున్నతి కోసం అంకితమై పనిచేసేలా చేశాయన్నారు.

ఎస్డీసీ వెంకటపతి మాట్లాడుతూ.. బాలికల విద్యను ప్రోత్సహించిన మొట్టమొదటి స్ఫూర్తిదాయకమైన మహనీయులు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే గిట్టని జ్యోతిబా పూలే అందరి ఆనందాన్ని కోరే ఆశావాది అని.., ఆయన అందరికీ ఆరాధ్యుడు అని అభివర్ణించారు. జ్యోరావు పూలే పేరు అంటే తప్పు చేసిన వారికి సింహ స్వప్నం అన్నారు. అప్పటి హిందూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతే.. ఆయన లక్ష్యంగా నిస్వార్ధ జీవితాన్ని గడించారన్నారు. భారత స్వాతంత్ర్యానికి వందేళ్లకు మునుపే జన్మించిన పూలే.. సమాజంలో మహాత్మునిగా గుర్తింపు పొందరన్నారు. జ్యోతిరావు పూలే.. రైతుబంధవుడు, బహుజన సామాజిక విప్లవోద్యమ పితామహుడు అని.. ఆయన మానవ జాతి వున్నంతవరకు ఆదర్శమూర్తిగా ఆయన పేరు నిలిచిపోతుందన్నారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు.. అభివృద్ధి అనేది ఒక్కరోజే సాధ్యం కాదు.. ఓపిక సహనంతో నితంతర కృషితోనే.. సమాజంలో మార్పు, అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే లాంటి మహానుభావులు మన భారతావనిలో ఎంతో మంది ఉన్నారని.. వారందరి అడుగుజాడల్లో నడిస్తే.. సమాజంలో మార్పు అనేది జరుగుతుందన్నారు. ఇలాంటి మహనీయులు స్మరించుకొనే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం మన అదృష్టం అన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి ముఖ్య అతిధులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అంతకు మునుపు పాత బస్టాండు వద్ద పూలే సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున, సాంఘీక, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి లు, పూల మాల వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జున, జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ అధికారి సరస్వతీ, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి జయసింహలు, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి విజయ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దృష్టికి రాంకో సిమెంట్ కాలుష్య బాధిత రైతుల సమస్యను తీసుకెళ్లిన సిపిఐ బృందం

- మూడు రోజులలో సమస్యను పరిష్కరిస్తానన్న మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి





బనగానపల్లె ఏప్రిల్ 11నందిపత్రిక కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెదజల్లుతున్న కాలుష్యం వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ బృందం శనివారం రాష్ట్ర మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి రైతుల సమస్యను వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మరియు ప్రతినిధి బృందంఆయనను కలిసి రైతుల గోడును వివరించారు.గత కొన్నేళుగా ఫ్యాక్టరీ కాలుష్యం కారణంగా వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో కొంతకాలంగా ఆందోళనలు సాగుతున్నాయి. అయిన ఫ్యాక్టరీ నుండి స్పందన లేకపోవడంతో ఈనెల 10న ఫ్యాక్టరీ ముట్టడికి పిలుపునివ్వగా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ జోక్యం చేసుకున్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకొండని ఎస్పీ సూచించడంతో ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేసి, మంత్రిని కలవడం జరిగిందని వారు ఆయనతో అన్నారు.

ఈ సందర్భంగా కొలిమి గుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోయినరైతుల సమస్యలను విన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమస్య పై సానుకూలంగా స్పందించి రైతులకు నష్టపరిహారం అందించే విషయమై ఫ్యాక్టరీ యాజమాన్యం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఆర్డీఓ, కలెక్టర్‌తో చర్చించి, రెండు మూడు రోజుల్లో తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని సీపీఐ బృందం తెలిపింది.అనంతరం బనగానపల్లెలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలోని 18 గ్రామాల రైతులు ఈ కాలుష్యం వల్ల బతుకుదెరువు కోల్పోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశములో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కే. భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి శివయ్య, సీనియర్ నాయకులు సంజీవులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు రెవిన్యూ కార్యాలయం లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

- మహిళల విద్యకు పూలే వేసిన పునాదులే నేటి అభివృద్ధికి మూలం.....
- తహసీల్దార్...అనిల్ కుమార్ యాదవ్.



మర్రిపాడు ఏప్రిల్ 11 నంది పత్రిక : సత్యశోధక్ సమాజ్ ద్వారా సమాజంలో సామాజిక చైతన్యాన్ని నింపి, గొప్ప సంఘసంస్కర్తగా మహిళలు బాలల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ సంఘంలోని కుల కట్టుబాట్లను మూఢాచారాలను వ్యతిరేకించి మహిళల విద్యకు పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని స్థానిక మర్రిపాడు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్అన్నారు. శనివారం మర్రిపాడు రెవిన్యూ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తమ సిబ్బంది తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ? విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. బలహీన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్యకు పూలే వేసిన పునాదులే నేటి అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ, సమాజంలో అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రత్నం ,వీఆర్వో రమణ, కంప్యూటర్ ఆపరేటర్అంజాద్,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జన గణ ఇంటింటి సర్వే పై అవగాహన

**- డిప్యూటీ తాసిల్దార్ అరుణ**



కొత్తపల్లి - నంది పత్రిక: మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జనగణ ఇంటింటి సర్వేపై అవగాహనను డిప్యూటీ తాసిల్దార్ అరుణ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఇందులో భాగంగా ఇంటింటిలో ఎంతమంది జనాభా వారి స్థితిగతులు ఏంటి అనే వివరాలను కొత్తపల్లిలో ప్రాక్టికల్ గా నిర్వహించుతున్నారు 50 సచివాలయ ఉద్యోగస్తులకు ఎలా సర్వే చేయాలని ఇంటికి తిరిగి ప్రాక్టికల్గా నేర్పిస్తున్న టీచర్ అబ్రహం. ప్రతి ఇంటిలో జనాభాలో ఉద్యోగస్తులు ఎవరన్నా చేస్తుంటే వాటి వివరాలు ఇంటిలో ఏమన్నా వెహికల్ ఉంటే వాటి వివరాలు మట్టి మిద్దెన సిమెంట్ అని అన్ని క్లుప్తంగా సర్వే చేయిస్తున్నమన్నాడు ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని అన్నారు

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



కొత్తపల్లి - నంది పత్రిక: ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మండలంలోని కొక్కెరంచ గ్రామంలో శనివారం ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగులో ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతుకు 1 ఎకరాకు 50 మొక్కలు చొప్పున సంవత్సరం వయసుగల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక హెక్టార్కుకు 10,500/- రూపాయలు చొప్పున ఆయిల్ పామ్ పంటకాయ ఖర్చులకు అంతర్పంట సాగు కొరకు ప్రోత్సాహకగా అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఆయిల్ పామ్ మొక్కలు సాగు చేసుకుంటే 4 వ సంవత్సరం నుండి దిగుబడినిస్తూ 25 సంవత్సరాలు పాటు దిగుబడినిస్తుందని సంవత్సరానికి 1,00000 రూపాయలు నుండి 1,50,000 రూపాల్ని ఎకరానికి ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ పంటను సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలి ఆసక్తిగల రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాలలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందించగలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ ఎన్ విజయ్, అగ్రికల్చర్ ఏఈఓ ఎం శ్రీనివాసులు , పతాంజలి మేనేజర్ ఎస్ రమణారెడ్డి మరియు పిఎఫ్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు

# సెన్సస్ మొదటి విడత శిక్షణ ముగింపు



మర్రిపాడు ఏప్రిల్ 11నంది పత్రిక : జనాభా గణన సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్ వైజర్ లకు గణాంక సేకరణ విధానాలు,డిజిటల్ పరికరాల వినియోగం మరియు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలపై ఫీల్డ్ ట్రైనర్ లు సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ లో భాగంగా నందవరం గ్రామంలో నిర్వహించిన మోడల్ సర్వేలో మండల తహసిల్దార్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ పొందిన సిబ్బంది క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో పనిచేసి,సెన్సస్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ లు కలిశెట్టి రాజేంద్ర కుమార్,హరనాథ్,ఏ.ఎస్.ఓ రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జి నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి

**-కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

మంత్రాలయం న్యూస్ : మంత్రాలయం లోని లాడ్జి నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ,లేకపోతే చాలా ఇబ్బందులు పడుతారని జిల్లా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలో ఆకస్మికంగా స్థానికంగా జరుగుతున్న వాణిజ్య కార్యకలాపాలకు, గృహ నిర్మాణాల పేరుతో చేపట్టిన కట్టడాలను పరిశీలించారు. అనంతరం ప్రవేయిట్ అతిథి గృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రాలయంలో దాదాపు 70 శాతం కుడా అనుమతి తో లాడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయని , మరికొందరు కూడా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని లాడ్జి యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని ప్రయత్నించిన వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ లేఔట్ల్ కు ఎల్ ఆర్ఎస్ ద్వారా కుడా అనుమతి వస్తుందని చెప్పారు. . మంత్రాలయంలో అనుమతులు లేకుండా చాలా హోం స్టే లు, లాడ్జీల నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వ అనుమతి పొందాలని లేని పక్షంలో వాటిని నిలిపివేసే వరకు పరిస్థితి యజమానులు తెచ్చుకోవద్దని హితవు పలికారు.

# సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే



ఆత్మకూరు నందిపత్రిక: సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్ నందు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషిచిరస్కరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంఘసంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామకృష్ణ, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, నబీ, నాగర్ ఖాన్, ఏస్తేరయ్య, రామకృష్ణ గౌడ్, రవి నాయక్, రామనరసయ్య, సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి సి డిమాండ్ల కై ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న నేతకు సంఘీభావం.

వెలుగోడు ఏప్రిల్ 11 నంది పత్రిక: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , మహిళా విద్య కొరకు, అంటరానితన నిర్మూలన కోసం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు వెలుగోడు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వెలుగోడు పట్టణంలోని వేంపెంట సర్కిల్లో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘు రాముడు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడుతూ, వారి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ బీసీ హక్కులు డిమాండ్ల కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు నాయకులు సంఘీభావం తెలిపారు. బీసీ ప్రధాన డిమాండ్లు అయిన బీసీలకు రక్షణ చట్టం తేవాలని , బీసీ కార్పొరేషన్లకు నిధులను కేటాయించాలని , సమగ్ర కులగణనను చేయాలని , విద్యా, ఉద్యోగ రాజకీయ, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని , అమరావతిలో బీసీలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం బీసీవై నేత చేపట్టిన బీసీ ధర్మ దీక్ష కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా. ఎం ఎఫ్ ఇమ్మానియెల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ సాహెబ్, బిసి నాయకులు నాగేశ్వరరావు యాదవ్ , ఎల్లయ్య యాదవ్ ,తెలుగు అంకన్న , ఏసురత్నం పాల్గొన్నారు



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ20 వేల ఆర్థిక సాయం అందజేశారు .

. మాజీ గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ



జూపాడుబంగ్లా :ఏప్రిల్ :11: (నంది పత్రిక) మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ శనివారం గ్రామానికి పోతులపాడు చెందిన పెద్ద మౌలాలి, చాంది బీలు కూతురు పెళ్లికి 20వేల రూపాయలు నగదు అందించి మానవతాన్ని చాటుకున్నారు. పెళ్లి సమయంలో నిరుపేద కుటుంబానికి మండలంలో ఏ సర్పంచ్ కూడా చేయలేని రీతిలో 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబంలో వెలుగులు నింపుతున్న మానవతమూర్తి మనసున్న మహారాణి మాజీ గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ. ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెండ్లికి తన వంతు ఆర్థిక సాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. వివాహము కుదిరి ఆర్థిక సోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పోతులపాడు గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, టిడిపి నాయకులు శివానందరెడ్డి వారి పరిస్థితినే తెలుసుకుని 11వ తేదీన ముబిన జోడే ఇంటికి వెళ్ళి నిఖా కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పల్లె నిర్మలమ్మను టిడిపి నాయకుడు శివానందరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# మొదటి విడత ముగిసిన శిక్షణా తరగతులు





జూపాడుబంగ్లా ఏప్రిల్ 11 (నంది పత్రిక) మొదటి విడత మూడో రోజు ఫీల్డ్ ట్రైనర్లు ద్వారా టెస్ట్ నూా యాప్ లో ఎన్యూమారేటర్లు మరియ సూపర్ వైజర్ల కు ప్రాక్టికల్స్ గా జూపాడు బంగ్లా మండల హెడ్ క్వార్టర్స్ లో కొన్ని ఇళ్ళని సర్వే చేయడమైనదని ఏ.యస్.ఓ హనుమంతు తెలిపారు. మే 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే గణన ఎటువంటి సందేహాలు రాకుండా అందరూ విధిగా ఫీల్డ్ ట్రైనర్లు ద్వారా క్షేత్రస్థాయి లో నిర్వహించే సర్వేలో పాల్గొన్నారని ఫీల్డ్ ట్రైనర్లు స్వామి నాథన్ మరియు షాజిత్ లు తెలిపారు. ఎప్పుడు సందేహం వచ్చినా వెంటనే ఫీల్డ్ ట్రైనర్లు కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని, అలాగే సర్వే మొదలయ్యే నాటికి యాప్ లో రోజూ తరుచుగా కొన్ని ఇండ్లను ప్రాక్టీస్ చేయాలనీ తహాశీల్దారు చంద్రశేఖర్ నాయక్, యం.పీ.డీ.ఓ గోపీకృష్ణ, డీటీ సత్యదీప్ మరియు ఏ.యస్.ఓ హనుమంతు ఎన్యూమారేటర్లు మరియ సూపర్ వైజర్ల కు సూచించారు.

# పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి -- మంత్రి ఎన్ఎండీ ఫరూక్

- నంద్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు
- సామాజిక సమానత్వానికి పూలే చూపిన మార్గం స్ఫూర్తిదాయకం
- బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి
- పుస్తక పఠనం ద్వారా నాయకత్వ లక్షణాల వికాసం -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి







నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 11 ( నంది పత్రిక ) సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే గారు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే గారు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. “ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది” అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల పోషణ కోసం ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం’, అవసరమైన విద్యాసామగ్రి కోసం ‘విద్యార్థి మిత్ర’ పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు

జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు, కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్,వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి. బాధితుల ఆదర్శ వివాహం.

నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 11 ( నంది పత్రిక )





నంద్యాల పట్టణంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఓ విశేషమైన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎ×ఎ బాధితుల ఆదర్శ వివాహం సమాజానికి సానుకూల సందేశాన్ని అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంది. నంద్యాల పట్టణంలోని నా=దీజ కాలనీలో ఉన్న పరివర్తన్ లైఫ్ సెంటర్లో ఎ×ఎ బాధితుల ఆదర్శ వివాహం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూపీ నరసింహ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. సమాజంలో ఎ×ఎ బాధితులపై ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, వారికి సమాన గౌరవం, హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ వివాహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ఆదర్శ వివాహ వేడుకకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వేడుకకు పెళ్లిపెద్దగా వైఎస్సార్‌సీపీ నాయకులు దాల్ మిల్ అమీర్ గారు తన సతీమణితో కలిసి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు సమాజంలో చైతన్యం అవసరాన్ని నొక్కి చెప్పారు. “సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, హక్కులు ఉండాలి. ఎ×ఎ బాధితులను కూడా సమానంగా చూడాల్సిన అవసరం ఉంది” అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆదర్శ వివాహాలు సమాజంలో ఉన్న అపోహలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, భవిష్యత్తులో మరింతగా ఇటువంటి కార్యక్రమాలు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు. మొత్తానికి, నంద్యాలలో జరిగిన ఈ ఆదర్శ వివాహం మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ, సమాజానికి గొప్ప సందేశాన్ని అందించింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది జయంతి వేడుకలు...

ఆళ్లగడ్డ(చాగలమర్రి) ప్రతినిధి ఏప్రిల్ 11 నంది



పత్రిక మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవోలు తాహిర్ హుస్సేన్, తారకేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉంటూ పూలే నడిచిన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని వివక్షత తొలగిస్తూ బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు పూలే ఎంతో సహకరించారన్నారు. ఇంటికి వెలుగు ఇల్లాలే అని తన సతీమణికి జ్యోతిరావు పూలే విద్యాభ్యాసం నేర్పించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. విద్యా వ్యాప్తి కోసం వారు చేసిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే నడిచిన మార్గంలో అనేకులు నడిచి సమాజ సేవ చేసి గుర్తింపు పొందారన్నారు. సతీసహగమనం, వితంతు వివాహాలను ప్రోత్సహించి కులమత, లింగ వివక్షతలపై పోరాటం చేసిన యోధులు జ్యోతిరావు అని కొనియాడారు. జ్యోతిరావు జన్మించి 2 వందల సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎందరో మహనీయుల ఆశయాల సాధన కోసం మనందరం ఎంతో సమాజ సేవ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఏవో బాబు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ బోర్డు సీనియర్ అసిస్టెంట్ నాగమణి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణే ఐ సి డి ఎ స్ ధ్యేయం... సూపర్వైజర్ సుశీల

ఆళ్లగడ్డ(చాగలమర్రి)ఏప్రిల్ 11 నంది పత్రిక మాతా శిశు సంరక్షణే ఐసిడిఎస్ ధ్యేయమని చాగలమర్రి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శనివారం ఆమె గుంత పాలెం వీధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలకు , కిశోర బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. రంగురంగుల ఆహార పదార్థాల ప్రభావం చిన్నపిల్లలపై పడుతుందన్నారు. కుర్ కురీలు, రకరకాలైన స్పైసీ ఆహార పదార్థాలు, ఐస్ క్రీమ్ లు పిల్లలకు తినిపించకుండా ఇంటిలో చేసిన వంట,




ఆహారంతో పిల్లలకు అలవాటు చేయాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలు, పౌష్టికాహార లోపంతో బిడ్డలను ప్రసవిస్తే అటువంటి పిల్లలు బలహీనులై ఆహార లోపంతో ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉందన్నారు. జన్మనిచ్చిన తల్లికి కూడా ఇబ్బందికరంగా లేకుండా సరియైన విధంగా పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. చిరుధాన్యాలు, పండ్లు, పల్లీలు, పప్పులు శనగలు తదితర వాటిని స్నాక్స్ గా పిల్లలకు ఇవ్వాలన్నారు. ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, తినడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ , పెద్ద బికారి (కాంట్రాక్టర్) అంగన్వాడి టీచర్లు చంద్రకళ, రాధా, రజిని, అంగన్వాడి సహాయకురాలు రహి మూన్ అంగన్వాడి లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని చిన్నిని కలిసిన దక్షిణాది న్యాయవాదుల క్రికెట్ టోర్నీ విజేత ఏపీ జట్టు

☛అభినందించిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడబ్యూరో చీఫ్ఏప్రిల్ 11నంది పత్రికబెంగళూరు వేదికగా ఈ నెల ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన 7వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల జట్టు ఘన విజయం సాధించింది. ఫైనల్ పోరులో తమిళనాడు జట్టుపై ఏపీ జట్టు విజయకేతనం ఎగురవేసి, ట్రోఫీని కైవసం చేసుకుంది.
విజేతగా నిలిచిన ఏపీ అడ్వకేట్స్ క్రికెట్ టీమ్ సభ్యులు శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గెలిచిన ట్రోఫీని ఎంపీ చిన్నికి చూపి తమ ఆనందమును ఎంపీ తో కలిసి పంచుకున్నారు. . ఈ సందర్భంగా ఎంపీ కేశినేని



శివనాథ్ (చిన్ని ) క్రీడాకారులైన న్యాయవాదులను ప్రత్యేకంగా అభినందించారు . భవిష్యత్తులో అడ్వకేట్ క్రికెట్ జట్టుకు, న్యాయవాదులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏపీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సురేష్ కుమార్, ఉపాధ్యక్షుడు చలసాని అజయ్ కుమార్ , నాయకులు యెర్నేని వేదవ్యాస్ , కోచ్ సునీల్ , కెప్టెన్ క్రాంతికుమార్ , వైస్ కెప్టెన్ సాజిద్ ముజిబ్, సభ్యులు ఉన్నం సాయి కరణ్ , ఎస్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

# వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరో ఏడాది (2026 - 27)పొడిగింపు

☛జిల్లాలోని అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు హెల్త్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలి

☛జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం:బ్యూరో చీఫ్ ఏప్రిల్ 11నంది పత్రిక వర్కింగ్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను మరో ఏడాది అనగా 2026-27 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్ జిఓఎంస్ సంఖ్య 43 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జిఓం ఎంస్ సంఖ్య 12 ద్వారా 2015లో అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా అదే విధంగా ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు



ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెస్ఎస్ ) మాదిరిగా వివిధ ఎంపానల్డ్ ఆసుపత్రుల ద్వారా గుర్తింపు పొందిన అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా క్యాస్ లెస్ వైద్య సేవలు అందించే లక్ష్యంతో వర్కింగ్ జర్నలిస్టుల హెల్తు స్కీమ్ (జే హెచ్ ఎస్)ను ప్రవేశపెట్టడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధులు మరియు అత్యవసర శస్త్రచికిత్సలతో సహా ప్రభుత్వం నిర్ణయించిన వందలాది వైద్య విధానాలు (తెరపిఎస్ ) ఈ పథకం కింద కవర్ చేయబడతాయి. ఈవర్కింగ్ జర్నలిస్టుల కాంప్రెహెన్సివ్ హెల్తు స్కీమ్?? ను మరో ఏడాది కాలానికి అనగా 2026-27 కు పొడిగించాలన్న సాధారణ పరిపాలన శాఖ (ఐఅండ్ పిఆర్) విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుండి వచ్చే ఏడాది మార్చి 31 వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుని ఆమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# విద్య ద్వారానే కుల వ్యవస్థలో ఉన్న అసమానతలను తొలగించి సమానత్వాన్ని సాధించవచ్చని, బడుగు బలహీన వర్గాలకు విద్యా అవకాశాల పునాది వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

☛జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 11,నంది పత్రిక మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, సామాజిక సమానత్వం మరియు విద్యా విస్తరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళా విద్యను ప్రోత్సహిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు అపారమని తెలిపారు. చిన్న వయస్సులో వివాహం జరిగినప్పటికీ, ముందుగా తన భార్యకు విద్య నేర్పి, విద్యాసంస్థలను స్థాపించి సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడా ఆయనను గురువుగా, ఆదర్శంగా స్వీకరించినట్లు గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ కులమత భేదాలను విడిచిపెట్టి సమానత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడంతో పాటు, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా యువత జ్యోతిరావు పూలే ఆలోచనలను



ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణకుమారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కీర్తి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా సహకార శాఖ అధికారి కె. మురళీకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జలధార--జలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

-. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 11నంది పత్రిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జల ధార - జల హారతి - సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమ అమలుపై డ్వామా, ఇరిగేషన్, డ్రైన్స్, ఫారెస్ట్, గ్రౌండ్ వాటర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ, ఉపరితల జలవనరులను పెంపొందించేందుకు అవసరమైన పనులను గుర్తించి, వాటిని 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పొందుపరచాలన్నారు. కాలువల, చెరువుల పూడికతీత పనులు, ఇరిగేషన్ ట్యాంకుల పునర్నిర్మాణ వంటి పనులను ఈనెల 15వ తేదీ లోపుగా గుర్తించి గ్రామపంచాయతీల తీర్మానాలు తీసుకొని ఎంపీడీవోలు పరిపాలన ఆమోదం తీసుకోవాలన్నారు. అటవీ అధికారులు లంక, తీరప్రాంత గ్రామాలలో మడ అడవులు పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన పనులు నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేసి డాక్యుమెంటేషన్ పూర్తిచేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్లోడ్వామా పీడీ డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, ఇరిగేషన్, ఉద్యాన, అటవీ, ఆర్డబ్ల్యూఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 11నంది పత్రిక భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. పూలే జయంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రతిమకు మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే, 1848 నుంచే బాలికలు, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై ఆయన చూపిన దృష్టి విశేషమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేంత వరకు నిజమైన స్వేచ్ఛ సాధ్యం కాదు అన్న పూలే సిద్ధాంతాన్ని మంత్రి ప్రస్తావిస్తూ, సమానత్వమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ దిశగా ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ సామాజిక సంస్కరణలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఉద్యమమని తెలిపారు. దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయి పూలే సేవలు అమోఘమని, ఆమె బాలికా విద్యా వికాసానికి చేసిన కృషి అపారమని అన్నారు. మహాత్మా పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో ప్రజలు నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

--మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి




మంత్రాలయం , ఏప్రిల్ 11,మనం న్యూస్ :- అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతిని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతిపూలేరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్షతను ఎదుర్కొని, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కర్త పూలె అని కొనియాడారు. సమాన హక్కులు అందరికీ అందాలని జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటిస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.బీసీ కుల గణనకు నిర్ణయం మరింత న్యాయం కోసం కీలక అడుగు ,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టపరమైన చర్యలుయువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి పథకాలు మత్స్యకారులు,నాయీబ్రాహ్మణులు, సొరగాళ్లు వంటి వృత్తి ఆధారిత వర్గాలకు ఆర్థిక సహాయం పెంపు విద్యార్థులకు హాస్టల్స్, కోచింగ్, ఉచిత విద్యా సదుపాయాలులిఆదరణ 3.0 వంటి పథకాల ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహంఈ పథకాలు ద్వారా కూటమి ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.లి

# నగరపాలక సంస్థలో మహాత్మా జ్యోతిబా పూలే కు ఘన నివాళి.





తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 11నంది పత్రిక తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో పాటు అధికారులు పుష్పాంజలితో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభా పూలే అని కొనియాడారు. అంటరానితనం నిర్మూలనకు, కుల వివక్షతకు, వితంతువుల ఉద్ధరణకు, మహిళలకు విద్య అవసరమని వారికోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన చేసిన సేవలు దేశం ప్రజలకు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని తెలిపారు. అలాగే పూలే సతీమణి కూడా సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త అని, ఆమె బాలికలు, స్త్రీల విద్యకు ఎంతో పాటు పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, మేనేజర్ హాసీమ్, అన్ని విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

# కలుదేవకుంట లో పట్ట పగలే చోరీ

----50 వేలు నగదు చోరి



మంత్రాలయం , న్యూస్ మండల పరిధిలోని కలుదేవకుంట గ్రామంలో పట్ట పగలే దొంగలు పడి 50 వేల రూపాయల నగదును చోరీ చేసినట్లు బాధితుడు జగదీష్ తెలిపారు. శనివారం ఉదయం తన అన్న కుమారుడికి సంబంధం మాట్లాడేందుకు గ్రామంలోనే తన అన్న ఇంటికి వెళ్లిన నేపథ్యంలో ఆయన ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని నగదును దోచుకున్నట్లు బాధితుడు తెలిపారు. కలుదేవకుంట గ్రామం నుండి ఇబ్రహింపురం గ్రామానికి వెళ్లే దారిలో ఊరికి వెలుపల ఉండడం వల్ల చోరులు అవకాశంగా భావించి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుందని ఎస్సై మల్లికార్జున తెలిపారు. సిఐ రామాంజులు ఆదేశాల మేరకు ఘటన స్థలానికి చేరుకుని చోరి జరిగిన ఇంటిని పరిశీలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చమురు నిక్షేపాల కోసం అన్వేషణ



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 11: బండి ఆత్మకూరు మండలంలోని చమురు నిక్షేపాలు ఉన్నాయని జోరుగా చర్చలు జరుగుతూ ఉన్నాయి. ఇందుకు సంబంధించి కొన్ని కంపెనీలు డ్రిల్లింగ్ తవ్వకాలను చేపడుతూ ఉండటంతో నిజంగా ఈ ప్రాంతంలో నిక్షేపాలు ఉన్నాయేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఓఎన్జిసి సంస్థ ప్రతినిధులు గత రెండు రోజుల నుండి బండి ఆత్మకూరు మండలంలో డ్రిల్లింగ్ల ద్వారా త్రవ్వకాలను చేపడుతూ ఉన్నారు. శాటిలైట్ ద్వారా ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో బోర్లను వేస్తూ చమురు నిక్షేపాల కొరకు అన్వేషిస్తున్నారు. గుర్తింపబడిన ప్రాంతాలలో వందల అడుగుల లోతులలో బోర్లు వేసి పరికరాల సహాయంతో తరంగాల ద్వారా నిక్షేపాల జాడను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. బండి ఆత్మకూరు గ్రామానికి సమీపంలో ఉన్న కర్నూలు కడప కాలువ వారధి సమీపంలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బృందం ఇంధన గ్యాస్ నిక్షేపాల కోసం వేట ప్రారంభించారు. శాటిలైట్ ఇమేజ్ ల ఆధారంగా కొద్ది రోజుల నుండి సర్వే నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే బోర్లు వేస్తూ ఆయన ఇంధన నిక్షేపాల కోసం అన్వేషిస్తున్నామని కంపెనీ ప్రతినిధి పి ఆర్వో వాసంశెట్టి నూకరాజు శనివారం నాడు విలేకరులకు తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు....




నంద్యాల క్రైం, ఏప్రిల్11(నంది పత్రిక):- నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మరియు సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషిని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరూ ఆయన అనుసరించిన మార్గంలో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, విజయ నరసింహులు, ఆర్ఎస్ ఐ లు కాళీ శ్రీ చరణ్, మనోహర్ రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా రీ సర్వే పనులు జెసి



శిరివెళ్ల:(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్నటువంటి భూ రీ సర్వే పనులు పకడ్బందీగా చేపట్టాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తికేయ ఆదేశించారు శిరివెళ్ల 3వ సచివాలయంలో రి సర్వే పనులపై మండల తహసిల్దార్ ఐ విజయశ్రీ, మండల సర్వేయర్ చిన్న మల్లయ్యలను ప్రోగ్రెస్ అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే వివరాలను సమగ్రంగా రికార్డు మూలకంగా చూపించగా జాయింట్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమక్షంలో ఎటువంటి మిస్టేక్ లకు ఆస్కారం లేకుండా రీ సర్వే పనులను పూర్తిచేయాలని సూచించారు. పలువురు వీఆర్వోలు సచివాలయ సర్వేయర్లు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గోవిందపల్లేలో కత్తిపోటు కలకలం

**కుటుంబ కలహాలతో మామ, భార్యపై అల్లుడు దాడి**



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండలం గోవిందపల్లే గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం కుటుంబ కలహాలు రక్తపాతానికి దారి తీశాయి. కుటుంబ విభేదాల నేపథ్యంలో అల్లుడు చంద్రశేఖర్ కత్తితో దాడి చేయగా, ఇట్టే వెంకటేశ్వర్లు మరియు అతని కుమార్తె సంజమ్మ గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు, కుటుంబ వ్యవహారాలపై ఏర్పడిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో చంద్రశేఖర్ ఆగ్రహంతో కత్తితో దాడి చేశాడు. దాడిలో వెంకటేశ్వర్లు, సంజమ్మలకు గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు మరియు స్థానికులు వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటనపై సిరివెళ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి గల పూర్తి కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

# ఏబీఎన్ సంస్థల అధినేత రాధాకృష్ణపై ఆళ్లగడ్డ అర్బన్ స్టేషన్ లో పిర్యాదు.

**ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలు కించపరిచి మాట్లాడడం దురదృష్టకరం**

**మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 11 నంది పత్రికఈ నెల 4వ తేదీన ఎబిఎన్ లో ప్రసారమైన కార్యక్రమంలో మహిళలను కించపరిచే విధంగా ఆ సంస్థ అదినేత రాధాకృష్ణ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ నాగేశ్వరమ్మ మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, మాదం చెన్నయ్య, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి, డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టి వినోద్ కుమార్ ,వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ లో అర్బన్ సీఐ యుగంధర్ కు రాధాకృష్ణ పై ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా ఎ బి ఎన్ అదినేత రాదాకృష్ణ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. రాదాకృష్ణ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచి మాట్లాడడం మహిళలందరినీ అవమానపరచడమేనని ఆయన అన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే -



అమలాపురం, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 11:నంది పత్రిక అణగారిన వర్గాల విద్యా సాధికారత మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కొనియాడారు. శనివారం అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశంలో స్త్రీ విద్యకు, దళిత అభ్యున్నతికి పూలే వేసిన పునాదులే నేటి సామాజిక స్వేచ్ఛకు కారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి లోకేష్ పూలే ఆశయాలకు అనుగుణంగానే సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా మానవత్వంతో పని చేస్తోంది.

- పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి, బాసటగా నిలవాలి.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

ఏలూరు/నూజివీడు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 11నంది పత్రిక :నూజివీడు మండలం యలమదల గ్రామంలో శనివారం రూ 1.04 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. ఈ గ్రామానికి మొత్తం రూ 5 కోట్లు అభివృద్ధి పనులు చేసామని తెలిపారు. ముందుగా గ్రామస్తులు మంత్రికి పూలదండలు వేసి, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైకాపా జీర్ణించుకోలేకపోతోందన్నారు.
కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వలేక వైసిపి హింసను ప్రోత్సహిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాహితం, ప్రశాంత వాతావరణం



కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాక్షస, నియంతృత్వ పాలనతో విసిగి పోయిన ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా గుణపాఠం నేర్చుకోలేదన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పరిశ్రమలు ఏర్పాటు, ఉపాధి అవకాశాలు కల్పన వంటి లక్ష్యాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులకు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల



ద్వారా నిరుపేదలకు కేవలం రూ 15 లకే మూడుపూటలు భోజనాలు పెట్టుకున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్లు కొనసాగించే బాధ్యత ప్రజలుపై ఉందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు అభివృద్ధి, సంక్షేమం, చట్టసభల్లో మంచి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుంది.

**మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు మరియు బిసి కులాల జెఏసి 6వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు ...**

- సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే.
- బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి పూలే భావితరాలకు స్ఫూర్తిదాయకం.

*రాష్ట్ర మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు.*




ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 11నంది పత్రిక : స్థానిక వైయంహెచ్ఏ హాలులో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలు మరియు బిసి కులాల జెఏసి 6వ వార్షికోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వర్ణవివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలను, చేసిన కృషిని కొనియాడారు. పూలే సమాజానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. 200 సంవత్సరాలు అయినను ఈరోజుకి ఆయనను గుర్తుపెట్టుకుని జయంతిని ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే ఆయన గొప్పతనం ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ఒక సామాన్యుడిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి వర్ణవివక్షపై ఉప్పెనలా పోరాడిన పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన పూలే, నేటి ప్రభుత్వాలు విద్యావిధానాలకు పెద్దపీట వేశాయని అన్నారు. మహిళలు విద్యకోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప విప్లవ కారుడని గుర్తుచేశారు. అసమానతలుపై పోరాడి సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరాలని పరితపించిన ఆదర్శమూర్తి అని శ్లాఘించారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను నిజం చేయడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే




నిజమైన ఘననివాళి అని పిలుపునిచ్చారు. పూలే ఆశయాలను




ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. వడ్డే ఓబన్న ఎంతో పోరాటం చేశారని కాని చరిత్రలో సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థం లేని నాయకులు సంఘానికి, సమాజానికి మంచి సేవలు అందించగలరని అన్నారు. బిసిలకు మంచి చెయ్యాలనే తపన ముఖ్యమంత్రికి ఉందని, అందుకు అనుగుణంగా బీసీ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక, వాణిజ్య రంగం, కాంట్రాక్టర్లలో ఎస్సీలు, బిసిలు లేరని వీటిల్లో కూడా అవకాశాలు పొందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కులు కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, రిజర్వేషన్ తగ్గించడం వలన చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో 17 వేలు మందికి అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్షల కోట్లు రాష్ట్రానికి పెట్టుబడును తీసుకువస్తున్నారని వాటిలో ఎస్సీలకు, బీసీలకు విద్యా,ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో 50 శాతం తగ్గకుండా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. బిసి కులాలు జెఏసి రాష్ట్ర నాయకత్వానికి అవసరమైన సహాయ, సహకారాలు అందించుటకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వ్యక్తిగతంగా నా వంతు బాధ్యతను నెరవేర్చుతానని అన్నారు.
బహుజన వర్గాలు స్ఫూర్తి ప్రథాతలు కృషిని శ్లాఘిస్తూ మొదలైన మహనీయులు పేరిట, వారి వారి వారసత్వంగా సామాజిక సేవలందిస్తున్న 20 మంది బిసి ప్రముఖ మన మిత్రులకు ఆత్మీయ సత్కారాలు, పురస్కారాలు ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో ఏపి వడ్డి కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏపిఎస్ ఆర్టిసి విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ఏపి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి మరడాని రంగారావు, ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు, ఏపి ఎంబిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.ఎం.వి.వి. సత్యనారాయణమూర్తి, బిసి చైతన్య వేదిక అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసు, బిసి కులాలు జెఏసి రాష్ట్ర అధ్యక్షులు లంకా వెంకటేశ్వర రావు, ఏలూరు అర్బన్ డెవలప్మెంటు అధారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాదు, బిసి నాయకులు ఉక్కు సూరి గోపాలకృష్ణ, ఏయంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షులు సి.హెచ్.విక్రమ్ కిషోర్, ఘంటా ప్రసాదు, వివిధ కార్పొరేషన్లు డైరెక్టర్లు, వైయంహెచ్ఏ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, బిసి కులాలు జెఏసి నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.
.

# ఆంధ్రప్రదేశ్‌ను సినీ హబ్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి కందుల దుర్గేష్

**పాలకొల్లులో సినీ శిక్షణా తరగతులను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**




పాలకొల్లు:బ్యూరో చీఫ్ నంది పత్రిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయానా గొప్ప కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినీ పరిశ్రమను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం పాలకొల్లులో అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విస్మరించిన నంది అవార్డులను కూటమి ప్రభుత్వం త్వరలోనే ప్రదానం చేయనుందని ప్రకటించారు. 2015-16 లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన నంది అవార్డులతో పాటు 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి నంది అవార్డులను అందిస్తామన్నారు. తెలుగు జాతి గర్వకారణమైన పద్య నాటకాలను ప్రోత్సహించేందుకు, రంగ స్థల కళాకారులకు పెద్దపీట వేసేందుకు 'నంది నాటకోత్సవాలను' కూడా నంది అవార్డులతో పాటే నిర్వహిస్తామని, త్వరలోనే ఇందుకు సంబంధించిన శుభవార్త వింటారని తెలిపారు. "సినిమా పరిశ్రమ ఒక చోట స్థిరపడాలంటే కేవలం షూటింగ్‌లు మాత్రమే సరిపోవు, స్టూడియోలు, డబ్బింగ్, రికార్డింగ్ థియేటర్లు వంటి మౌలిక వసతులు అవసరం" అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలన్నా, స్థిరపడాలన్నా మౌలిక సదుపాయాల వల్లే సాధ్యమన్నారు. ఏపీలో ఇటువంటి వసతులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే సినీ పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో చర్చించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. షూటింగ్‌ల కోసం అనుమతులను సరళతరం చేశామని, చిత్ర పరిశ్రమకు ప్రత్యేక ప్రోత్సాహకాలు (సబ్సిడీలు) ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. తెలంగాణలో చలన చిత్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు ఉండటం ప్రధాన కారణమన్నారు. ఏపీలో షూటింగ్ లు అధికంగా జరుగుతున్నాయని, ప్రత్యేకంగా మారేడుమిల్లి, అరకువ్యాలీ, తిరుపతి తదితర ప్రాంతాల్లో నిరంతరం ఏదో ఒక షూటింగ్ జరుగుతుందన్నారు. ఇతర పరిశ్రమలు కూడా ఏపీలో షూటింగ్ లు జరుపుకుంటున్నాయన్నారు. నజీరుద్దీన్ షా వంటి దిగ్గజాలను అందించిన 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' బ్రాంచ్‌ను రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరామని, ఇందుకు ఆయన సూత్రప్రాయంగా అంగీకరించారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. కళలకు కాణాచి అయిన పాలకొల్లులో సినీ శిక్షణా తరగతులు ప్రారంభించడం సంతోషకరమన్నారు. పాలకొల్లుకు చెందిన సినీ రచయిత పినిశెట్టి శ్రీరామమూర్తి సేవలను కొనియాడుతూ, శిక్షణ పొందిన నటీనటులకు అవకాశాలు కల్పించేలా ఇన్‌స్టిట్యూట్ చేస్తున్న కృషిని, కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, సినీ నటుడు శ్రీకాంత్, ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు, వి.ఎన్. ఆదిత్య, రాజా వన్నెంరెడ్డి, నిర్మాతలు తమ్మారెడ్డి భరద్వాజ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సీనియర్ రాజకీయ నాయకులు, సినీ నిర్మాత చేగొండి హరిరామజోగయ్య, ఎ.ఎస్.ఆర్. నేషనల్ ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజ్, ముత్యాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాసరాజు, కలిదిండి గణపతి రాజు, ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ కార్యదర్శి కె.ఎస్.పి.ఎన్.వర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.